మా అక్షరాలు - నిజాల నిప్పు కణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 168 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

గురువారం 15 ఆగస్టు 2024





# ప్రపంచంతోనే పోటీ

- అమెరికా టూర్ విజయవంతం
- ఒక్క విదేశీ పర్యటనలోనే రూ. 31,500 కోట్ల పెట్టుబడులు
- ఒప్పందంలో భాగంగానే కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు
- మరో కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం..
- ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
- కోకాపేటలో క్యాంపస్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్, (ప్రజా మంటలు): పెట్టుబడుల ఆకర్షణే మా ప్రధాన ఎజెండాగా విదేశీ పర్యటన విజయవంతంగా సాగిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విదేశీ పర్యటనలో రూ. 31వేల 500 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. మేం కొత్త సిటీని నిర్మించాలని భావిస్తున్నాం.. ఫ్యూచర్ సిటీలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కాగ్నిజెంట్ కూడా ఫ్యూచర్ సిటీలో సంస్థను నెలకొల్పాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా పని విధానం మారలేదు.. నా పోటీ ఏపీ, తమిళనాడుతో కాదు.. నా పోటీ ప్రపంచంతోనే అని సిఎం రేవంత్ చెప్పారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ ఫ్యూచర్ సిటీగా మారనుంది..అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ ముఖచిత్రంలో నిలబెడతామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ లోని కోకాపేట్‌లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు. కాగ్నిజెంట్ కు మేం వంద శాతం సపోర్ట్ చేస్తామన్నారు. ఆగస్టు5న న్యూజెర్సీలో కాగ్నిజెంట్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ప్రతి రంగంలో హైదరాబాద్ రాణిస్తోంది.. తెలంగాణలో

## సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి సర్వం సిద్ధం

- సీఎం చేతుల మీదుగా ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ - వైరాలో భారీ రైతు సభ..
- చివరిదశ రూ.2 లక్షల రుణమాఫీ నిధుల విడుదల

హైదరాబాద్, (ప్రజా మంటలు): జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్‌ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారరంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు

## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

- తెలంగాణ నుంచి పోటీకి ఖరారు చేసిన అధిష్టానం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ ని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ

మిగతా 2లో..

## పొలిట్రిక్స్

చెప్పిందే చెప్పుడు
చరిత్రలు తిరగేసుడు,
గతంతో ముడిపెట్టి
కాలం గడిపేసుడు

అసెంబ్లీలో సారు వారి
సప్పబడ్డ స్పీచ్ లు,
అందులో సింహభాగం
యాదిలో గతస్మృతులు !

- న్యాలకంటి నారాయణ
9346200066

## కోదండరాం, అమీర్ అలీఖాన్ లైన్ క్లియర్

ఎమ్మెల్సీలుగా నియామకానికి తొలగిన అడ్డంకి



- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన ధర్మాసనం
- నియామకాన్ని అడ్డుకోలేమని వెల్లడి

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేయాలని రాష్ట్ర కేబినెట్ గవర్నర్ కు సిఫార్స్ చేసింది. ఐతే కొత్త నియామకాలపై స్టే విధించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్య నారాయణ సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బుధవారం సుప్రీం స్టే ఇచ్చింది. మరోవైపు కొత్త నియామకాలను చేపట్టకుండా ఆపాలన్న పిటిషనర్లు

మిగతా 2లో..

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

- నేషనల్ రైఫిల్స్‌కు చెందిన కెప్టెన్, నలుగురు మిలిటెంట్లు మృతి



శ్రీనగర్ (ప్రజా మంటలు): స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు.. జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సమయంలో భారత సైన్యానికి చెందిన 48 నేషనల్ రైఫిల్స్‌కు చెందిన ఒక కెప్టెన్ వీరమరణం పొందాడు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పౌరుడు కూడా గాయపడ్డాడు.

మిగతా 2లో..

## ప్రజా నాడి




## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ నిరాకరణ

- తదుపరి విచారణను 23కి వాయిదా వేసిన సుప్రీం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్ట్ వ్యవహారంలో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. ఇదే సమయంలో సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో పాటు సీబీఐ అరెస్ట్‌ని ఢిల్లీ హైకోర్టు సమర్థించడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్ వేశారు. లిక్కర్ స్కామ్‌లో అవినీతి జరిగిందన్న సీబీఐ ఆరోపణల్ని వ్యతిరేకించారు. అయితే..ఈ పిటిషన్‌ల ఆధారంగా సుప్రీంకోర్టు అఃఐకి నోటీసులిచ్చింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 'ప్రస్తుతానికి బెయిల్ ఇవ్వలేం. నోటీసులు మాత్రమే ఇవ్వగలం' అని స్పష్టం

మిగతా 2లో..

## సుంకిశాల ఘటనపై ప్రభుత్వం సీరియస్..

- అధికారులపై చర్యలు
- ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌పై బదిలీ వేటు



హైదరాబాద్, (ప్రజా మంటలు): సుంకిశాల ఘటనపై తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సుంకిశాల ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌పై బదిలీ వేటు వేసింది. ఈ ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిల్–3 అధికారులు సీజీఎం కిరణ్, జీఎం మరియరాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీశ్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ కార్యదర్శి దానకిశోర్ ఆదేశాలు జారీ చేశారు. జలమండలి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సుంకిశాల పంపుహౌస్ రక్షణగోడ కూలిపోవడంతో పాటు పంపుహౌస్ పూర్తిగా నీట మునగడంపై అంతర్గత విచారణ జరిగింది. ఆ నివేదికను విచారణ కమిటీ ప్రభుత్వానికి అందజేసింది. దీంతో విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నిర్మాణ సంస్థకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. హైదరాబాద్‌కు తాగునీరు అందించే సుంకిశాల ప్రాజెక్టు వద్ద నిర్మాణంలో ఉన్న పంప్‌హౌస్ నీట మునిగింది. నాగార్జునసాగర్‌కు భారీగా వరద నీరు పోటెత్తడం, ఒక్కసారిగా పంప్‌హౌస్ రెండో సొరంగ మార్గం నుంచి ప్రవాహం ఉద్ధృతంగా రావడంతో టన్నెల్ ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతోపాటు రక్షణ గోడలోని ఒక ప్యానెల్ కొట్టుకుపోయాయి. దీంతో 83 మీటర్ల లోతులో ఉన్న పంప్‌హౌస్‌లోని సంపు పూర్తిగా నీటితో నిండిపోయింది. ఆ సమయంలో అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. నాగార్జునసాగర్‌లో నీటిమట్టం 510 అడుగులకన్నా తగ్గితే హైదరాబాద్‌కు నీటి తరలింపు కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీరు తరలించేందుకు వీలుగా నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పాల్తితండాలో సుంకిశాల గట్టు వద్ద పంప్‌హౌస్ నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో జలమండలి శ్రీకారం చుట్టింది. 2021 మార్చి 16న ప్రభుత్వం మేఘా సంస్థకు

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# ప్రపంచంతోనే పోటీ

అత్యధికంగా ఉద్యోగాలిచ్చిన రెండో సంస్థ కాగ్నిజెంట్ అన్నారు. ప్రపంచ అవసరాలను తీర్చేందుకు ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. భద్రత, లాభం ఉంటుంది.. పెట్టబడులు పెట్టేవారిని మా ప్రభు త్వం రక్షణ ఇస్తుంది సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలావుంటే ఫ్యూచర్ తెలంగాణ నినాదానికి మంచి రెస్పాన్స్ వచ్చిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో మంచి వాతావరణంలో చర్చలు ఫలప్రదంగా జరిగాయని కొనియాడారు. ఫారిన్ టూర్ నుంచి సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. 11 రోజుల తరువాత సిఎం హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. విదేశాల్లో తెలంగాణకు మంచి ఎంకరేజ్ మెంట్ ఉందని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారని, కాగ్నిజెంట్‌తో పాటు చాలు కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. మూసీనది పునర్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. తాము ఎలాంటి భేషజాలకు వెళ్లకుండా అభివృద్ధి కోసం పని చేస్తున్నామని, విదేశీ పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించేలా చర్చలు జరిపామని, రాజకీయాలకు అతీతంగా విదేశాల్లో అందరినీ కలిశామని బాబు స్పష్టం చేశారు. ఐటి, ఇండస్ట్రీస్ రంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీయులు ఉత్సాహం చూపిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఫ్యూచర్ సిటీ విషయంలో కూడా చాలా మంది ఆసక్తి చూపెట్టారని వెల్లడించారు. రాబోయే రెండు మూడేళ్లలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఈ రోజు ఈ అడుగులు వేసి చూపించామన్నారు. కాగ్నిజెంట్‌తో పాటు ఇతర కంపెనీలు కూడా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారని చెప్పుకొచ్చారు. వారందరికీ నమ్మకం కల్పించడానికి అభయం ఇవ్వడానికి ముఖ్యమంత్రి పర్యటించారని మంత్రి స్పష్టం చేశారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్‌తో పాటు ఇతర పారిశ్రామిక వేత్తలతో మాట్లాడడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉదాహరణలు తీసుకొని మూసీ నది పునర్నిర్మాణం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మూసీ నది పునర్నిర్మాణం ఒక గ్రీన్ ప్రాజెక్ట్‌గా ముందుకు తీసుకెళ్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళ్తామనే నమ్మకాన్ని వారిలో కల్పించామన్నారు. తాము విదేశీ పర్యటనకు వెళ్ళే ముందు ఎన్ని వేల కోట్లు పెట్టుబడి వస్తాయని ఆలోచించలేదన్నారు. కానీ మంచి రెస్పాన్స్ వచ్చిందన్నారు. ఇదే విధంగా ముందుకు కొనసాగుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

శంషాబాద్‌లో సిఎం రేవంత్‌కు ఘనంగా స్వాగతం

అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి బృందం విదేశీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ చేరుకుంది. అమెరికా, దక్షిణకొరియాలో సీఎంతో పాటు, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ఆయా దేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం బృందం సమావేశాలు నిర్వహించింది. సీఎం బృందానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు స్వాగతం పలికారు. అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా పర్యటన విజయవంతంగా ముగిసిందని శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం విదేశీ పర్యటన సాగగా.. చాలా రోజుల తర్వాత రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాకు వెళ్లింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా లోని సియోల్ కి చేరుకున్నారు. దక్షిణ కొరియాలో రెండ్రోజుల పాటు రేవంత్ రెడ్డి పర్యటించారు. పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించారు. అక్కడ పలు కంపెనీలతో ఎంవోయూలు చేసుకున్నారు. అందులో భాగంగా కాగ్నిజెంట్‌తో చేసుకున్న ఒప్పందం మేరకు.. వచ్చి రాగానే కోకాపేటలో కొత్త క్యాంపస్‌కి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నెల 5న తెలంగాణ సర్కార్‌తో కాగ్నిజెంట్ సంస్థ అమెరికాలో ఎంవోయూ చేసుకుంది. ఆ మేరకు 10 రోజుల్లోనే విస్తరణకు శ్రీకారం చుట్టారు. అమెరికా వేదికగా తెలంగాణను ఫ్యూచర్ స్టేట్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ 4.0 సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న వివిధ ప్రాజెక్టులకు భారీ స్పందన వచ్చింది. తెలంగాణను పెట్టుబడుల గమ్యస్థానంగా అమెరికా లోని పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్షించారు. పర్యటనలో భాగంగా 50కి పైగా సమావేశాలు, 3 రౌండ్ టేబుల్ మీటింగ్‌లు నిర్వహించి పలు కంపెనీ లను క్షేత్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాల్లో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ పర్యటనలో 31 వేల 532 కోట్ల రూపాయల పెట్టుబడుల కోసం 19 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. దీంతో, రాష్ట్రంలో 30 వేల 750 కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ కృలెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధుల తోనూ సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. హన్ రివర్ ప్రాజెక్టును సందర్శించి సియోల్ డిప్యూటీ మేయర్ తో భేటీ అయ్యారు. శామ్‌సంగ్ హెల్త్ కేర్ యూనిట్‌తో సమావేశమై చర్చలు జరిపారు. అలాగే కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి బృందం సందర్శించింది. కాల్ టెక్స్ కంపెనీ ప్రతినిధులతో పెట్టుబడులపై చర్చలు జరిపింది. ఇప్పటికే వరంగల్ టెక్స్‌టైల్స్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ సానుకూలంగా స్పందించింది.

## కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ

అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘంఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్ తస(భాజపా), మీసా భారతి (ఆర్జేడీ), వివేక్ ఠాకుర్ (భాజపా), దీపేంద్రసింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్ రాజే భోస్లే (భాజపా), కె.సి.వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (భాజపా) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగాణలో భారాస తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో, ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

## సీతారామ ప్రాజెక్టు ప్రారంభానికి సర్వం సిద్ధం

రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. ఇలాగా... రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్‌ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్?ల వద్ద మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్‌ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేనున్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది. తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి. అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.

## తెలంగాణ హెడ్ కానిస్టేబుల్‌కు యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం

**- కేంద్ర హోంశాఖ ప్రకటన - దేశవ్యాప్తంగా మొత్తం 1037 మందికి అందించనున్న కేంద్రం**



దిల్లీ (ప్రజా మంటలు): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను బుధవారం ప్రకటించింది.దేశవ్యాప్తంగా మొత్తం 1037 మందికి ఈ పతకాలను అందజేయనున్నారు. ఇక, ఈసారి అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీసు పతకం ఒకరిని వరించింది. అది కూడా తెలంగాణకు చెందిన వ్యక్తి కావడం విశేషం. హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య కు రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్‌ను ప్రకటించారు. తెలంగాణ పోలీసు శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య 2022లో ఓ చోరీ కేసులో ధైర్యంగా వ్యవహరించారు. గొలుసు దొంగతనాలు, ఆయుధాల డీలింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు దుండగులు ఇషాన్ నిరంజన్ నీలంనల్లి, రాహుల్‌ను సాహసోపేతంగా పట్టుకున్నారు. 2022 జులై 25న చోరీకి పాల్పడుతుండగా యాదయ్య వీరిని అడ్డుకున్నారు. దీంతో దుండగులు ఆయనపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. ఛాతీపై పలుమార్లు పొడిచారు. తీవ్ర రక్తస్రావంలోనూ ఆయన వారిని పట్టుకున్నారు. గాయాల కారణంగా 17 రోజుల పాటు ఆయన ఆసుపత్రి పాలయ్యారు. దుండగులను పట్టుకునే క్రమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ఈ ఏడాది అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకాన్ని ప్రకటించారు.ఈ ఏడాది మొత్తం 1037 మందికి ఈ పతకాలు ప్రకటించారు. ఇందులో 213 మందికి పోలీస్ మెడల్స్ ఫర్ గ్యాలంటరీ, 94 మందికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకాలు, 729 మందికి పోలీసు విశిష్ఠ సేవా (మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను అందజేయనున్నారు. ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 21 మందికి, ఆంధ్రప్రదేశ్ నుంచి 25 మందికి ఈ పతకాలు దక్కాయి.తెలంగాణలో ఒకరికి రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం, ఏడుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 11 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు ఇవ్వనున్నారు. ఇక, ఆంధ్రా నుంచి నలుగురికి మెడల్ ఫర్ గ్యాలంటరీ, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ఠ సేవా పతకం, 19 మందికి పోలీసు విశిష్ఠ సేవా పతకాలు అందజేయనున్నారు. ఏపీ నుంచి గ్యాలంటరీ పతకానికి ఇన్‌స్పెక్టర్ షేక్ సర్దార్ ఘని, ఎస్ఐ నవ్వన అరుణ్ కుమార్, రిజర్వ్ ఎస్ఐ మైలాపల్లి వెంకట రామ పరదేశీ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ రాజన గౌరీశంకర్‌లు ఎంపికయ్యారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పురస్కారాలకు ఐజీ మీసాల రవిప్రకాశ్, ఇన్‌స్పెక్టర్ దాసరి దండు గంగరాజు ఎంపికయ్యారు.

## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ నిరాకరణ

చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ డిప్యుటీ సీఎం మనీశ్ సిసోడియాకి ఇటీవలే బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. ఆ తరవాత రెండు రోజులకే అరవింద్ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. సీబీఐ, ఈడీ విచారణను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ కావాలని కోరారు. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు ఇదే వ్యవహారంపై విచారణ జరిపింది. సీబీఐ అరెస్ట్‌ని అక్రమమని కేజ్రీవాల్ వాదించినప్పటికీ కోర్టు ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదు. ఈ అరెస్ట్ అనైతికం కాదని తేల్చి చెప్పింది. పక్కా సాక్ష్యాధారాలున్నప్పుడు అక్రమం అని ఎలా అంటామని ప్రశ్నించింది. ఆగస్టు 5వ తేదీన ఈ తీర్పునిచ్చింది. ఆ తరవాతే కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టుకి కీలక విషయాలు వెల్లడించారు. తనను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. అయితే...ఈ ఆరోపణల్ని సీబీఐ, ఈడీ కొట్టిపారేశాయి. ఈడీ అధికారులు లిక్కర్ స్కామ్ కేసుని విచారించి కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారు. ఆ తరవాత సీబీఐ కూడా రంగంలోకి దిగింది. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ అవినీకితి పాల్పడ్డారనడానికి తమ వద్ద సాక్ష్యాధారా లున్నాయని తేల్చి చెప్పింది. అంతకు ముందు ఈడీ కూడా ఇదే వాదన వినిపించింది. ఈ స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలేనని స్పష్టం చేసింది.

## కోదండరాం, అమీర్ అలీఖాన్

# లైన్ క్లియర్

కోరికను సుప్రీం తిరస్కరించింది. గవర్నర్, ప్రభుత్వ హక్కులను హరించినట్లే అవుతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని వ్యాఖ్యానించింది. ఎమ్మెల్సీల నియామకంపై గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించిండంతో కొత్త వారికి లైన్ క్లియర్ అయ్యింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు స్టే అమల్లో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ నియామకాన్ని పక్కన పెట్టి కొత్తగా ఎమ్మెల్సీలను గవర్నర్ కోటాలో ఎంపిక చేయడాన్ని సవాలు చేస్తూ భారాస నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కొత్తగా ఎమ్మెల్సీలను నియమించకుండా స్టే విధించాలని పిటిషనర్లు కోరగా.. ధర్మాసనం నిరాకరించింది. కొత్త ఎమ్మెల్సీల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరించినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడం ప్రభుత్వ విధి అని పేర్కొంది. అనంతరం పిటిషన్‌పై విచారణను ధర్మాసనం నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ప్రతివాదులుగా ఉన్న గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరలే ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

మరో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారని సమాచారం. శివగఢ్-అస్సార్ బెల్ట్‌లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో రక్తపు మరకలు ఉండడంతో కాల్పుల్లో ఓ ఉగ్రవాది గాయపడి ఉండొచ్చని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి భద్రతా బలగాలు ఒక ఎం4 కార్బైన్, మూడు బ్యాగులను స్వాధీనం చేసుకున్నాయని వర్గాలు తెలిపాయి. ఉధంపూర్ జిల్లాలోని పట్నీతోప్ ప్రాంతానికి సమీపంలోని అకర్ అడవుల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు భావిస్తున్నామని, ఈ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని ఆయన చెప్పారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్న ఒక ఉన్నత స్థాయి సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తున్నారు. దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభం కావడం గమనార్హం. భారత సైన్యం ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ అస్సార్ అని పేరు పెట్టింది. మంగళవారం తెల్లవారుజామున, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో వరుసగా నాలుగో రోజు కూడా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగాయి. మంగళవారం తెల్లవారుజామున అహ్లాన్ గగర్మండు అటవీప్రాంతంలో కొన్ని అనుమానాస్పద కార్యకలాపాలను సెర్చ్ పార్టీలు గమనించి, వారి ఆచూకీ కోసం కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు అదనపు భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. కాశ్మీర్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వీకే బిర్ది విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. ఆగస్ట్ 10న అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందగా, కోకెర్‌నాగ్ బెల్ట్‌లోని అహ్లాన్ గగర్‌మండు అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించబడింది.

## రష్యాలో అత్యవసర పరిస్థితి

**- బెల్గొరొడ్‌లో హైఅలర్ట్**

మాస్కో (ప్రజా మంటలు): రష్యా భూభాగంలో వేగంగా యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. తాజాగా కర్స్క్ ప్రాంతంలో ఇప్పటికే 1,000 చదరపు కిలోమీటర్లను ఆక్రమించిన ఉక్రెయిన్ సేనలు ఇప్పుడు మరో ప్రాంతంపై దృష్టిపెట్టాయి.సరిహద్దుల్లోని బెల్గొరొడ్‌పై దాడులు మొదలుపెట్టాయి. దీంతో ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి విధించినట్లు అక్కడి గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ ప్రకటించారు. ఈమేరకు టెలిగ్రాంలో వీడియో సందేశం పబ్లిష్ చేశారు. దేశంలో ఫెడరల్ ఎమర్జెన్సీ విధించాలని తాము కోరుతున్నట్లు ఆయన వెల్లడించారు.ఉక్రెయిన్ సేనలు ముందుకువస్తుండటంతో ఇప్పటికే ఇక్కడ పలు ప్రాంతాల్లోని ప్రజలను సోమవారం నుంచి ఖాళీ చేయించడం మొదలుపెట్టారు. గత వారం ఉక్రెయిన్ సేనలు వ్యూహం మార్చి రష్యా భూభాగంలో ఎదురుదాడులు మొదలుపెట్టాయి. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఇతర దేశాల సైన్యం రష్యా భూభాగంలోకి చొరబడటం ఇదే తొలిసారి. ఇక బెల్గొరొడ్ ప్రాంతంలో షెబ్‌కినో నగరం, ఉస్టింకా గ్రామాలపై కీవ్ సేనలు డ్రోన్ దాడులు జరిపాయి.మరోవైపు కర్స్క్ రీజియన్‌లో తాము డజన్లకొద్దీ డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా రక్షణశాఖ వెల్లడించింది. ఇక వొరొనెజ్ ప్రాంతంలో మొత్తం 35 డ్రోన్లను కూల్చేసినట్లు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు.ఇప్పటికే రష్యా భూభాగంలోకి ప్రవేశించిన ఉక్రెయిన్ సైన్యం కర్స్క్ రీజియన్‌లో దాదాపు 1000 చదరపు కిలోమీటర్ల మేర భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకొందని ఆ దేశ సైనిక కమాండర్ జనరల్ ఒలెక్సాండర్ సిర్‌స్కీ వెల్లడించారు. మరోవైపు.. రష్యాలోకి తమ సేనలు అడుగుపెట్టినట్లు అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ధ్రువీకరించారు. ఈసందర్భంగా తమ సైనిక సిబ్బందిని అభినందించారు. ఆ ప్రాంతంలో మానవతా సహాయం అందిస్తామని తెలిపారు.ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనలతో సాగుతున్న భీకర పోరులో మాస్కో విజయం సాధిస్తుందని మరోవైపు పుతిన్ ధీమా వ్యక్తంచేశారు. భవిష్యత్తులో యుద్ధం ముగింపునకు సంబంధించిన చర్చల్లో మెరుగైన స్థితిలో ఉండేందుకే ఆ దేశం ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

## సుంకిశాల ఘటనపై ప్రభుత్వం సీరియస్..



పనులను కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది. తొలుత రూ.1,450 కోట్ల అంచనా వ్యయంతో పనులు కేటాయించగా.. అక్టోబరు 2022లో వ్యయాన్ని రూ.2,214 కోట్లకు పెంచేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. పనులు 70 శాతం పూర్తయ్యాయి. వివిధ లోతుల్లో నీటిని తీసుకునేందుకు వీలుగా పంప్‌హౌస్ నుంచి మూడు సొరంగాలు(టన్నెళ్లు) నిర్మిస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయంలో 455 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా మొదటి సొరంగాన్ని, 504 అడుగుల లోతు నుంచి తీసుకునేందుకు రెండోది, 547 అడుగుల లోతు నుంచి నీటిని తీసుకునేందుకు వీలుగా మూడోది నిర్మిస్తున్నారు.

**వరద అంచనాలు తప్పడంతో..**

పంప్‌హౌస్, కృష్ణానదికి మధ్య కేవలం 192 మీటర్లు మాత్రమే దూరం ఉంది. వరద వచ్చిన సమయంలో ఆ ఉద్ధృతి తాకిడి పంప్‌హౌస్‌లోకి చేరకుండా రక్షణ గోడ (రిటెయినింగ్ వాల్) నిర్మించారు. వచ్చే వేసవిలోగా నీరు అందించాలనే ఉద్దేశంతో మధ్య టన్నెల్ పనులు పూర్తిచేసే క్రమంలో సంపువైపు టన్నెల్ ముందు భారీ గేటు ఏర్పాటు చేశారు. రిజర్వాయర్ వైపు ఉన్న మట్టిని తొలగించారు. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికిగానీ మధ్య టన్నెల్ స్థాయి వరకు వరద రాదని భావించారు. 'దానికి భిన్నంగా దాదాపు 3.5 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో సాగర్ వద్ద అకస్మాత్తుగా ఒత్తిడి పెరిగి ఈ నెల 2న ఉదయం 7 గంటల సమయంలో టన్నెల్‌లోకి భారీ వరద చేరింది.

# తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక భూమికలు అందించా

## - సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు

- దూళిపాళ అరుణ, రచయిత్రి
8712342323



**ప్రసిద్ధ కథకులు, నవలాకారులు, సాహిత్య విమర్శకులు, సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు గారి 75వ జన్మదిన వజ్రోత్సవ సందర్భంగా బి.ఎస్.రాములుగారితో ప్రత్యేక ముఖాముఖి**

నమస్కారం సార్!

1. సార్ ! మీ గురించి ఎన్నో రచనలు వ్యాసాలు, పరిశోధనలు వెలువడ్డాయి.

1998 ఆగస్టులో యాభయ్యవ జన్మదిన స్వర్ణోత్సవం సందర్భంగా "ఆధునిక భారతీయ సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు" అనే సావనీర్ ను ఆహ్వాన సంఘం వెలువరించి 25 ఏళ్లయింది. ఈ 25 ఏళ్లలో మరెన్నో అనుభవాలు సంతరించుకున్నారు. ఎన్నో రచనలు చేసారు. తెలంగాణ ఉద్యమానికి సైద్ధాంతిక భూమికలు అందించారు. తెలంగాణ తల్లి రూపకల్పన చేశారు. 2003 నుండి ఉస్మానియా యూనివర్సిటీ పక్కన విశాల సాహిత్య అకాడెమీ కార్యాలయం నిర్వహించారు. ఒక రచయిత, ఇలా తెలంగాణ ఉద్యమానికి, రచయితలకు , ఉద్యమ కారులకు ఒక కేంద్రంగా , థింక్ టాంకుగా, ప్రచురణల కేంద్రంగా వందలాది ఉద్యమ కారులకు అడ్డాగా నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా 2007 లో 'చలో ఢిల్లీ' కార్యక్రమాలు రూపొందించారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నేతృత్వంలో ఒకసారి, గూడ అంజయ్య, పాశం యాదగిరి, గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సమాఖ్యతో ఒకసారి, కెసిఆర్ టిఆర్ఎస్ తో మరోసారి చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం వెనక మీరే వ్యూహ కర్తగా నిర్దేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాకా ప్రతి నెలా ఒక పుస్తకం ప్రచురిస్తానని ప్రకటించి ఆ పుస్తకాలను ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాల్లో పంచారు. టిఆర్ ఎస్. తెలంగాణ భవన్ తో పాటు ప్రతి సభలో పుస్తకాలు, కరపత్రాలు పంచడం ద్వారా విశేష కృషి చేసారు. అదే సమయంలో అంతకన్నా ముందు 1992నుండి దరకమే ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులుగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సామాజిక వర్గాల గొంతుకగా సిద్ధాంతకర్తగా చేస్తున్న కృషిని అంతే ప్రాధాన్యతతో కొనసాగించారు. ఎన్నో రచనలు వెలువరించారు. ప్రసంగాలు చేసారు. మరోవైపు రచయితగా తెలంగాణ ఉద్యమం గురించి బీసీ ఎస్సీ ఎస్టీల జీవితం సంస్కృతి గురించి కథలు నవలలు రాసారు. కథా రచనకు కథకుడి పాఠాలు, స్వాతంత్ర్యానంతరం 60 ఏళ్ల తాత్విక, సామాజిక పరిణామాలు వివరిస్తూ యువ రచయితలకు మార్గనిర్దేశం చేసారు.

1990 లో స్థాపించిన విశాల సాహితి అకాడెమీ ద్వారా 190 పుస్తకాలు ప్రచురించారు. అనేక సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేశారు. వందలాది రచయితలకు విశాలసాహితి పురస్కారాలను అందించారు. డా. సినారె, దాశరథి, ఆచార్య కొలకలూరి ఇనాక్, తెలకపల్లి రవి, ఎస్వీ సత్యనారాయణ , రవ్వా శ్రీహరి, ఆచార్య కె. జయశంకర్ తదితరులు చేతులమీదుగా పురస్కారాలు అందజేశారు. కథా వర్క్ షాపులు నిర్వహించారు.

1996లో 'ప్రవహించేపాట -ఆంధ్రప్రదేశ్ దళిత పాటలు' అనే సంకలనం ప్రచురించారు. 2004 లో విశాల సాహితి బీసీ ఎస్సీ ఎస్టీల పాటలు, సామాజిక చైతన్య పాటలు, సంకలనాలు వెలువరించారు. 1997 నుండి కరీంనగర్ జిల్లా కథలు నాలుగు సంపుటాలు వెలువరించి 2003లో 'భారతీయ సాహిత్యం తెలుగు కథలు' అనే గొప్ప సంకలనాన్ని ప్రచురించారు.

తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ తల్లి రూప కల్పన తోపాటు, డబుల్ బెడ్ రూం పథకం, గురుకుల పాఠశాలల రూపకల్పనలో క్రియాశీల పాత్ర నిర్వహించారు. కుటుంబాన్ని కూడా తీర్చిదిద్దారు. నలుగురు పిల్లలు విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక బీసీ కమిషన్ తొలి చైర్మన్ గా చరిత్ర సృష్టించారు. ఇన్ని పనులు ఏకకాలంలో ఎలా చేయగలిగారు? అసలు మీ సామాజిక జీవితం, రచనా జీవితం ఎలా ప్రారంభం అయిందో యువతరానికి తెలపాలని కోరుతున్నాను.

బి ఎస్ రాములు: మా చిన్నప్పుడు అమ్మ అనేక కథలు చెప్పేది. నిద్ర పోవడానికి, ఆకలి మరిచి పోవడానికి కథలు చెప్పేది. జానపద కళాకారులు శారదకాండ్రు, బుర్ర కథ వాళ్లు ఇంటింటికి తిరిగి కథలు చెప్పేవారు. అలా చిన్నప్పటినుండి కథలంటే చాలా ఇష్టం. అమ్మ చెప్పిన కథలను నాకు తోచినట్టు మరికొంత కల్పించి నా బాల్య స్నేహితులకు చెప్పేవాడిని. అలా కథలు వినడం, కథలు చెప్పడం ఏకకాలంలో ప్రారంభమైంది.

మా సామాజిక జీవితంతో పాఠశాల జీవితంతో మొదలైంది. మా కాలంలో మా పాఠశాల జీవితం ఒక సోషలిస్టు సమాజ నిర్మాణంలో భాగంగా సాగింది. అందరం ప్రభుత్వం పాఠశాలలోనే చదువుకునే వాళ్లు. ఎవరు బాగా మార్కులు తెచ్చుకుంటారో వారికే గౌరవం. కులాలు, ధనవంతులు, తహసీల్దార్ కొడుకు అందరం, అన్ని కులాలవారు, ప్రభుత్వోద్యోగులు, ఉద్యోగుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువు కునే వాళ్లం సమానమే. ఎవరు బాగా మార్కులు తెచ్చుకుంటారో, ఎవరు బాగా ఆటలు ఆడతారో వాళ్లకు గౌరవం. అది తొలి సోషలిస్టు సమాజ నిర్మాణం. మా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ముద్దు రామకిష్టయ్యగారు ప్రపంచ దేశాలు తిరిగి చదువుకున్న అనుభవంతో నూతన పద్ధతులలో మా జగిత్యాల పాఠశాల విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో మహోన్నత పాత్ర నిర్వహించారు. ఆ కాలంలో అనగా 1960 లో మా మల్టీ పర్పస్ హైస్కూలులో 2 వేల మంది విద్యార్థులుండే వారు. తెలంగాణలోనే అత్యధిక విద్యార్థులున్న పాఠశాల. శ్రమపట్ల గౌరవం పెంచడానికి స్వయంగా సంపాదించుకోవడం నేర్పడానికి స్కూల్లో స్విమ్మింగ్ పూల్ కట్టిస్తూ, కంకర కొట్టి సంపాదించడానికి ఏర్పాటు చేశారు. కొత్త కొత్త ఆటలు రూపొందించారు. ప్రతిసంవత్సరం విద్యార్థులకు ఆలిండియా టూర్ విజ్ఞాన యాత్రలు నిర్వహించారు. ఆయన జీవితాన్ని, జీతాన్ని విద్యార్థుల కోసమే ఖర్చు పెట్టేవారు. అలాంటి స్వేచ్ఛాయుత వాతావరణంలో మా చదువులు, వ్యక్తి వికాసం సాగినాయి. పాఠశాల జీవితమే మా తొలి సామాజిక జీవితం.

2. మీ జననం, బాల్యం గురించి చెప్పండి.

జ :- నేను 23 ఆగస్ట్, 1949 వ సంవత్సరంలో కరీంనగర్ జిల్లా జగిత్యాలలో చేనేత కుటుంబంలో జన్మించాను. మా నాన్న మిట్టపల్లి నారాయణ, మా అమ్మ బేతి లక్ష్మిరాజు. ఆ కాలంలో మేము పేదలం కాము. మా నాన్న చేనేత కార్మికుడు. బొంబాయిలో మిల్లు కార్మికుడుగా పనిచేశారు. కుటుంబాన్ని తీసుకుపోలేక జగిత్యాలకు వచ్చారు. అక్కడి వాతావరణ పరిస్థితులు, ఆహారం పడక నాన్నకు హెర్నియా వచ్చింది. అప్పుడు వైద్య సదుపాయాలు లేవు. 1955 లో మా నాన్న చనిపోయే నాటికి నాకు ఆరేళ్ళ వయస్సు. మా తమ్ముడు పాలు కూడా మరవలేదు. మేము ముగ్గురం అన్నదమ్ములం. నేను నడిపోన్ని. (మిగిలిన ఇంటర్వ్యూ రేపు కొనసాగుతుంది.

# 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరొచ్చు

**- రాష్ట్రాలకు సుప్రీం గ్రీన్‌సిగ్నల్**

**- బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలలి**

**- కేంద్రం, గనుల కంపెనీలకు సూచించిన ధర్మాసనం**

ఢిల్లీ (ప్రజా మంటలు):

ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే, ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని.. గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ. 70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపజేయాలని కేంద్రం అభ్యర్థించింది. దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

## ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని

## భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన

ఢిల్లీ (ప్రజా మంటలు): న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న రుచిరా కాంబోజ్ జూన్‌లో రిటైరయ్యారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ పదవిలో హరీశ్ పర్వతనేని నియామకం అనివార్యమైందని స్పష్టం చేసింది. మరికొద్ది రోజుల్లో ఆయన తన పదవి బాధ్యతలు చేపడతారని వివరించింది. ప్రస్తుతం హరీశ్ పర్వతనేని జర్మనీలో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపింది. 1990, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి హరీశ్ పర్వతనేని. 2021, నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారిగా ఆయన నియమితులయ్యారు. అంతకుముందు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఆర్థిక సంబంధాల విభాగంలో అదనపు కార్యదర్శిగా విధులు నిర్వహించారు. గత మూడు దశాబ్దాల పాటు పలు ద్వైపాక్షిక ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే జీ 20, జీ 7, బ్రిక్స్, ఐబీఎస్‌ఏలో సైతం ఆయన ముఖ్య భూమిక పోషించారు. తూర్పు ఆసియాతోపాటు విదేశీ ప్రచార విభాగాల్లో కూడా పని చేశారు. బారత ఉప రాష్ట్రపతికి ఓఎస్‌డీగా, సంయుక్త కార్యదర్శిగా కూడా వ్యవహరించారు.

# కోల్‌కతా వైద్యురాలిపై సామూహిక అత్యాచారం!

**- కేసులో సంచలన విషయాలు వెలుగులోకి**

**- తక్షణం చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్**

కోల్‌కతా (ప్రజా మంటలు):

కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై వైద్యుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరోవైపు దీనిపై సీబీఐ విచారణకు కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఆసుపత్రి నిర్లక్ష్య వైఖరి, యాజమాన్యం ప్రమేయం ఏదైనా ఉందా..? అనే అంశాలపై కూడా దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టనుంది. ఈ కేసు విచారణలో ప్రధానంగా సీబీఐ ఆరు అంశాలపై దృష్టిపెట్టనున్నట్లు సమాచారం. వైద్యురాలిపై ఒక్కరే అఘాయిత్యానికి పాల్పడ్డారా.. లేదా ఎక్కువమంది ఉన్నారా..? ఈ ఘటనలో అరెస్టు చేసిన నిందితుడు సంజయ్‌రాయ్ వెనక ఎవరైనా ఉన్నారా..? ఘటన తర్వాత సాక్ష్యాలను నాశనం చేశారా..? ఈ ఘటనను మొదట ఎందుకు ఆత్మహత్యగా చిత్రీకరించారు..? ఈ ఘటనలో ఆస్పత్రి యాజమాన్యం ప్రమేయం ఏమైనా ఉందా..? రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంటే.. ఉదయం వరకు పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు..? ఇలా పలు అంశాలపై సీబీఐ బృందం దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో దర్యాప్తు చేపడుతున్న స్పెషల్ క్రైమ్ యూనిట్.. ఘటనా స్థలంలో ఫింగర్ ప్రింట్స్, కాలిముద్రలు, ఇతర ఫోరెన్సిక్ ఎవిడెన్స్‌లను పరిశీలించనుంది. నిందితుడు అక్కడే ఉన్నాడా అని తేల్చనుంది. మరోవైపు ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవరెవరు ఉన్నారనేది తెలుసుకునేందుకు మొబైల్ ఫోన్ డేటాను పరిశీలించనుంది. ఆసుపత్రి వైద్యుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకోనుంది. హత్యకు ముందు జూనియర్ వైద్యురాలితో కలిసి భోజనం చేసిన ఆమె నలుగురు స్నేహితులను కూడా విచారించనుంది. ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో ఈ కేసు విచారణపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల ఓ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. విచారణను స్థానిక పోలీసులు ఆదివారం వరకూ తేల్చకపోతే.. సీబీఐకి అప్పగిస్తామని వెల్లడించారు. అయితే.. ఈ విషయంలో హైకోర్టు కలగజేసుకొని.. సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం ఉన్నందున.. మరింత సమయం వృథా కాకూడదని, వెంటనే కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని దస్త్రాలను బుధవారం ఉదయం 10 గంటల్లోపు సీబీఐకి అందజేయాలని పోలీసులకు సూచించింది. జూనియర్ వైద్యురాలిపై అత్యంత పాశవిక దాడి జరుగుతుంటే ఆసుపత్రిలో ఉన్నవారికి ఆ విషయం తెలియకపోవడం, యాజమాన్యం ఆలస్యంగా స్పందించడంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. మంగళవారం నాటి విచారణలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. ఈ ఘటన అనంతరం వైద్యుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో నైతిక కారణాలతో రాజీనామా చేసిన ఆర్జీకార్ ఆసుపత్రి ప్రిన్సిపల్‌కు.. గంటల వ్యవధిలోనే కొత్త బాధ్యతలు అప్పగించడాన్ని కోర్టు ప్రశ్నించింది. ఆయన్ను వెంటనే విధుల నుంచి తొలగించి, సెలవుపై పంపాల్సిందిగా ఆదేశించింది.




**తక్షణం చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్**

పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ కేసుకు సంబంధించిన భయానక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సామూహిక అత్యాచారం జరిగి ఉండొొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఈ ఘటనపై స్పందించారు. ఈ దారుణంతో యావత్ దేశం ఉలిక్కిపడిందని, వైద్యవర్గాలు, మహిళల్లో అభద్రతా వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 'బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులు నిందితుడిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆసుపత్రి, స్థానిక యంత్రాంగంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మెడికల్ కాలేజ్ వంటి ప్రదేశాల్లోనే డాక్టర్లకు భద్రత లేకపోతే.. పై చదువుల కోసం ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు బయటకు ఎలా పంపిస్తారు..? నిర్భయ కేసు తర్వాత కఠిన చట్టాలు వచ్చినప్పటికీ ఇలాంటి నేరాలను నిలువరించడంలో ఎందుకు విఫలం అవుతున్నాం. హాథ్రస్ నుంచి ఉన్నావ్, కథువా నుంచి కోల్‌కతా వరకు.. ఇలా వెలుగులోకి వస్తోన్న ఘటనలపై ప్రతిపార్టీ, సమాజం తీవ్ర చర్చ జరపాలి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి' అని రాహుల్ పోస్టు పెట్టారు. బెంగాల్ హత్యాచార కేసులో బాధిత కుటుంబానికి ఎట్టిపరిస్థితుల్లోనూ న్యాయం జరగాలని, దోషులకు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ స్పందించారు. ఇది హృదయవిదారక ఘటన అని వ్యాఖ్యానించిన ఆమె.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తృణమూల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆసుపత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించగా.. పలు భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'ఆమె శరీరానికి అయిన గాయాలను చూస్తుంటే ఒక వ్యక్తి మాత్రమే దాడి చేసినట్లు కన్పించట్లేదు. మృతురాలి వ్యక్తిగత అవయవాల్లో 150 మిల్లీగ్రాములు వీర్యం ఉన్నట్లు పోస్ట్‌మార్టం నివేదికలో ఉంది. ఆ మోతాదు కేవలం ఒకే వ్యక్తికి సాధ్యం కాదు. ఇందులో ఎక్కువ మంది దారుణానికి పాల్పడి ఉండొచ్చు' అని అఖిల భారత ప్రభుత్వ వైద్యుల సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబర్ణ గోస్వామి అభిప్రాయపడ్డారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే కుట్ర

**శాంతిభద్రతలు విఫలం అయ్యాయనేలా హత్యలు**

**హంతకులు ఎవరైనా వదిలి పెట్టబోం అన్న హోమంత్రి అనిత**

**ఘటనా స్తలిని పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్**

అమరావతి,ఆగస్ట్14 (ప్రజా మంటలు): రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం అవుతుందని చూపించేందుకే రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. కర్నూలులో టీడీపీ నేత హత్య కేసులో నిందితులు ఎంతటి వారైన కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎస్పీతో రెండుసార్లు సమీక్షించానని.. అగంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు రాజకీయ హత్యలు జరిగితే అందులో ముగ్గురు టీడీపీ నాయకులు ప్రాణాలు కోల్పాయరని ఆవేదన వ్యక్తం చేశారు.. పెద్దల సభకు మచ్చ తెచ్చే విధంగా కొందరు ఎమ్మెల్సీలు ప్రవర్తన ఉంటుందని విమర్శించారు. డ్రైవర్ ను డోర్ డెలివరీ చేసిన వాళ్లు, ఫ్యామిలీ గొడవలతో రచ్చ చేసుకునేవాళ్లు ప్రజాప్రతినిధులు అంటే జనానికి ఎటువంటి సంకేతాలు ఇస్తున్నామో చెప్పాలి.. అటువంటి వ్యక్తులను సభకు పంపించిన పార్టీ ఆలోచన చేసుకోవాలి అంటూ హితవు పలికారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూర్ గ్రామంలో దారుణ హత్య జరిగింది.. హోసూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు హత్యకు గురయ్యారు. ఉదయం బహిర్భూమికి వెళ్లిన శ్రీనివాసులను దుండగులు ముందే పథకం ప్రకారం కళ్ళలో కారం కొట్టి వేట కొడవళ్లతో అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈ ఘటనతో హోసూర గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. మాజీ సర్పంచ్ పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబుకి ప్రధాన అనుచరుడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హోసూరు గ్రామంలో టీడీపీకి మంచి మెజార్టీ రావడం తర్వాత ఈ హత్య జరగడంతో రాజకీయంగా మరే ఇతర కారణాలతో హత్య జరిగి ఉంటుందా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన స్థలాన్ని ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. క్లూస్ టీం, ఆధారాలనుసేకరించారు. డాగ్ స్క్వాడ్, హత్య జరిగిన ప్రదేశం నుండి హత్య అయిన వ్యక్తి ఇంటి దగ్గరికి వెళ్లితిరిగి హత్య ప్రదేశానికి డాగ్ స్క్వాడ్ చేరుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకుంటామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాచర్యలు తీసుకుంటామని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. హత్య కేసులో ఇప్పటికే ఆధారాలు సేకరించామని బిందు మాధవ్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన.. స్థానిక పోలీసులు సహా గ్రామస్థులతో మాట్లాడారు. శ్రీనివాసులు తలపై వెనుక నుంచి గొడ్డలితో నరికినట్లు గుర్తించామన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని .. నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## ఎపిలో సోలార్ పవర్‌కు ప్రాధాన్యం

**ఎన్టీపిసిలో ఎపి ప్రభుత్వం ఒప్పందం**

**చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ**

అమరావతి,ఆగస్ట్14 (ప్రజా మంటలు):

ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ- ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతో పాటు పొల్యూషన్ తగ్గింపు దిశగా 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తుంది అన్నారు. 300



మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ. 118.27 కోట్ల మేర విద్యుత్ ఆదా అవుతుంది.. 25 ఏళ్లలో రూ.2957 కోట్ల మేర ఆదా కానుంది.. దీంతో పాటు ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గుతుంది అని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లలో 85. 25 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గించగలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# తెలంగాణ మలి ఉద్యమంలో తొలి ఆత్మత్యాగి శ్రీకాంతచారి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

## ఆగస్టు 15...శ్రీకాంతచారి జయంతి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది. శ్రీకాంతచారి (ఆగస్టు 15, 1986 - డిసెంబర్ 3, 2009) మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమర వీరుడు. నల్గొండ జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన కాసోజు వెంకటచారి, శంకరమ్మ దంపతుల పెద్ద కుమారుడుగా సాధారణ కుటుంబంలో 1986 సంవత్సరంలో స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు15) రోజున జన్మించాడు శ్రీకాంతచారి. తండ్రి వెంకటచారి వ్యవసాయంతో పాటు వృత్తి పనులు చేస్తుంటాడు. రవీంద్రాచారి అనే తమ్ముడు ఉన్నాడు. శ్రీకాంతచారి ఆడుతూ పాడుతూ చలాకీగా ఉండేవాడు. సమాజసేవలో ముందుండేవాడు. ఎవరు సాయం కోరినా కాదనేవాడు కాదు. తాను దాచుకున్న డబ్బును పేదలు, స్నేహితుల కోసం ఖర్చు చేసేవాడు. స్థానికంగానే ప్రాథమిక విద్యను పూర్తిచేసిన శ్రీకాంత్ మోత్కూరు, నకిరేకల్ గ్రామాల్లో అభ్యసించాడు. ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లిన శ్రీకాంత చారి తొలుత బీజేపీ లో ఆ తరువాత టీఆర్ఎస్ లో క్రియాశీలక కార్యకర్తగా, విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్రను పోషించాడు. తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలను ముందుండి నడిపేవాడు. సెలవుల్లో ఇంటికి వెళ్లినా.. తెలంగాణ ధ్యాసే. తెలంగాణ ఉద్యమ సంబంధిత పాటలు పాడుతూ తెలంగాణ నినాదాలు చేస్తూ కవితలు రాస్తూ ఉండేవాడు. తెలంగాణ అతడి ఊతపదమైంది. ఈ క్రమంలో తెలంగాణ కోసం టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన అమరణదీక్ష శ్రీకాంత్‌లో ఉద్యమావేశాన్ని నింపింది. తెలంగాణ ఉద్యమ కారులపై ప్రభుత్వం దమనకాండ, అరెస్టులను చూసి శ్రీకాంత్ తట్టు కోలేక పోయాడు. ఆ ఉద్వేగంతో, కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన ఆత్మ త్యాగం తర్వాతైనా మొండి ప్రభుత్వంలో చలనం తీసుకు రావాలని కోరుతూ ఆత్మాహుతికి యత్నించాడు. 2009 నవంబరు 29న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్టుకు నిరసనగా జరిగిన ధర్నాలో ఒంటిమీద పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కున్నాడు. ఉద్యమ జ్వాలను రగిల్చి అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటూ నినదించాడు. నీవైనా న్యాయం చేయమంటూ అంబేద్కర్ విగ్రహాన్ని వేడుకున్నాడు. కాలిన గాయాలతో కామినేని, యశోద, ఉస్మానియాతో పాటు చివరకు అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3, 2009 న రాత్రి 10.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచాడు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడుతూ కూడా తెలంగాణ స్మరణ చేశాడు. బతికితే తెలంగాణ కోసం మళ్లీ చావడానికైనా సిద్ధమన్నాడు. ఎగిసే మంటల్లో బూడిదవుతుంటే టీవీల్లో చూసిన నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల గుండెలు రగిలాయి. ప్రతి ఒక్కరూ ఉద్యమానికి ఉద్యుక్తులయ్యేలా శ్రీకాంతచారి ఉద్యమజ్వాల రగిలించాడు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన శ్రీకాంతచారి తెలంగాణ ప్రజలందరి గుండెల్లో త్యాగానికి ప్రతి రూపంగా శాశ్వతంగా నిలిచిపోయాడు.

## అసమానతల భారతమా

పరితపిస్తోంది నాదేశం..పరిణామం కోసమని..
పాల కోసం పసిపిల్లలు ఏడుస్తున్న నాదేశంలో
సినిమా హీరోల పోస్టర్లకు
రాజకీయ నాయకుల చిత్రపటాలకు
పాలాభిషేకం చేస్తోంది నాదేశంగా
నా దేశంలో..అంతస్థుల్లో ఒకడు
ఆకాశాన్ని తాకుతుంటే
అసమానతలతో మరొకడు
అట్టడుగునే మిగిలిపాయె
అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నా దేశం..
అవినీతిలో మాత్రం ముందుండగా
నా దేశంలో..పార్టీల జెండాలు వేరైనా
వాటి ఎజెండా ఒక్కటే
ప్రజలను దోచుకోవడమే..వాటి ఎజెండాగా
%కార్మికుడి కష్టాన్ని దోచుకొనే కంపెనీలుగా
%కర్షకుడి కడుపుకొట్టే ప్రభుత్వాలుగా
%ప్రజా ధనాన్ని కలుగుల్లో ఎలుకల్లా
మేస్తున్న నాయకుల తీరు మారేదెప్పుడోగా
నా దేశంలో..పాతిక సంవత్సరాల
వయసున్న యువత నిద్రపోతుంటే
పండు ముసలి నాయకులు
నా దేశాన్ని పాలిస్తుంటేగా
%-ఈ యువతరం మేల్కొనేదెప్పుడోగా
%ప్రశ్నించేదెప్పుడోగా% పాలించేదెప్పుడోగా

%నా దేశంలోగా%కాశ్మీరులో కల్లోలాలు
అస్సాములో అలజడులు
పంజాబులో మత్తు పదార్థాలు
మణిపూర్ లో మారణహోమాలు
ముంబయిలో మురికివాడ
జీవితాలు మారేదెప్పుడోగా

%డెబ్బై ఐదేళ్ల నా స్వతంత్ర భారతమాగా
%స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాల
ఆశయాలను సాధించేదెప్పుడోగా
%అసమానతలు తొలిగేదెప్పుడోగా
%అభివృద్ధి సాధించేదెప్పుడోగా
%వాటి ఫలాలు పేదలకు చేరేదెప్పుడోగా
%సామాన్యుడి జీవితం మారేదెప్పుడో

కోనేటి నరేష్,
శ్రీ సత్యసాయి జిల్లా, 8499847863

# ఎర్రకోట హామీలకు రెక్కలు రావాలి !

ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన నేతలు గత స్మృతులను తలచుకుని....తమ ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తున్నదని అందమైన మాటలు చెప్పడం చూస్తున్నాం. స్వాతంత్ర్య వేడుకల్లో ఆనాటి నేతలను స్మరించు కుంటున్నామే తప్ప వారి ఆశయాలను అమలు చేయడం లేదు. ఎర్రకోట వేదికగా ఏటా అందమైన అబద్ధాల తో ప్రజలను వంచిస్తున్నారు. అందుకే దాదాపు 77 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది చూడాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన నేతలు సైతం వారి గొంతు కోసేందుకు వెనకాడడం లేదు. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ఓ కుటుంబం రాజభోగా లు అనుభవించింది. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేదు. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు ప్రజల చమురు వదిలిస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే లేదా కొనుక్కునే పరిస్థితులు లేకుండా చేశారు. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝుళిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. డబ్బులు రాబట్టడమే లక్ష్యంగా కాబూలీవాలాను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తలపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. 15 వేల కోట్లు ఖర్చు పెట్టి పెళ్ళి చేసిన అంబానీ ఆస్తి, కనీసం పెళ్ళి చేసే ఆర్థిక స్థోమత లేక దాతలు ఇచ్చే ఉచిత తాళి కోసం ఎదురుచూసే పేదవాని ఆస్తి కలిపి సగటు ఆదాయాన్ని లెక్కిస్తారు. అంబానీ ఆస్తి నుండి పేదవానికి నయా పైసా రాకపోయినా, సగటు లెక్కల్లో మాత్రం ఇద్దరి ఆస్తి సమానమౌతుంది. ఇదే ఇంతకాలం మనం చేస్తున్న జిమ్మిక్కు లెక్కలు. పేదవాడికి ఇంకా ఉచిత బియ్యం సరఫరా చేయడమంటేనే పేదలు పేదలుగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసా యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వ అప్పు రూ.82 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మరో రూ.12 లక్షల కోట్లు అప్పు చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టారు. ఇలాంటి విధానాలు అవలంబించినంత కాలం దేశం వికసితం కాదు. అది సాధ్యంకాదు. ఇవన్నీ పాలకులకు తెలుసు. అందుకే అందమైన తీయటి మాటలతో ప్రజలను ఇంకా భ్రమల్లో ముంచుతున్నారు. ఏటా ఎర్రకోట సాక్షిగా అబద్దాలు చెబుతున్నారు. అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. చిత్తశుద్ధితో, నిజాయితీగా, దీక్షతో పనిచేస్తే భారత్ లాంటి దేశం అభివృద్ధికి ఓ ఐదు, పదేళ్ల సమయం చాలు. ఈ లక్ష్యం ఉన్న నేతలు వచ్చినప్పుడే దేశం పురోగమిస్తుంది. మాటల గారడీలు చేసేవారితో ఇది సాధ్యం కాదు.



## అడుగడుగునా దేశభక్తి!

గాంధీ నెహ్రూలే కాదోయ్!
అడుగడుగునా బిగిసిన పిడికెళ్ళలోంచి
మన తూరుపు తెల్లారింది!
తలరాతలు తలక్రిందులైన తరతరాల ఘోష
పరదాస్య పరిచ్ఛేదనకు జన ఉప్పెనై పొంగింది
సాతంత్ర సమరాగ్ని గుండంలో జ్వలించిన
సమిధలెన్నోజి
అఖండ భారతావని ప్రకాశంలో అసువులు
బాసిన భానులెందరో
ఎవరికి కావాలి అనామకుల నెత్తుటి చారికలు!
వాటి వెనుక ఒళ్ళు జలదరించే కథలెన్నో
వ్యథలెన్నోజి
ఉరికొయ్యలకు వేళ్ళాడిన శవాలు
ఏ భుజకీర్తులు లేని నిష్కళంక దేశభక్తికి
ఆనవాళ్ళు
నాడు నాయకుల పిలుపుతో భారత్ మాతాకీ జై!
మృత్యువుకి ఎదురెళ్లిన స్వేచ్ఛా పిపాస
మానభంగాలు చేయబడి ఆత్మహత్య చేసుకొన్న
తల్లులు...
అండమాన్, బర్మాల్లో మగ్గిపోయిన బతుకులు...
లాఠీలకు విరిగిన ఎముకలు...
తుపాకీ గుళ్ళకు తూట్లు పడ్డ దేహాలు...
మానాలు, ప్రాణాలు తృణించి తెచ్చిన
స్వరాజ్యాన్ని ఎంత నిర్లజ్జగా
అనుభవిస్తున్నామో తెల్సా!
ఎందరో ఎందరెందరో ముక్కూమొహం తెలీని
మరుగున పడ్డ మహా వీరులు...
శోధించి నివాళులర్పించడం మన కర్తవ్యం కాదా!?

- భీమవరపు పురుషోత్తమ్
రాజమండ్రి, 9949800253

# వరలక్ష్మీవ్రతం ఆచరణ..సకల సంపదల హేతువు

తిరుమల,ఆగస్ట్14 (ప్రజామంటలు):

భారతీయ సంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం ఆచరించి లక్ష్మీదేవిని పూర్తి ఆచార వ్యవహారాలతో పూజిస్తారు. వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి మందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తమ మాంగల్యం పటిష్టంగా ఉండాలి, అష్టయిష్వర్యాలు దక్కాలని కోరుకుంటూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇలా శుక్రవారం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆనందం, శాంతి ఉండాలంటూ ఉపవాసం పాటిస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ చర్యలను అనుసరించండి. వీటిని చేయడం వలన ఇంట్లో ఎప్పుడూ ఐశ్వయర్యం తాండవిస్తుందని నమ్మిక. పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16వ తేదీన వస్తోంది. ఈ రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మీ దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో వరలక్ష్మీ వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మీ దేవిని పూజించి, లక్ష్మి దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పిస్తారు. కలశం స్థాపించిపూజ నిర్వహిస్తారు. కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి, వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచండి. ఈ పరిహారాన్ని చేయడం వల్ల సంతోషం, ఐశ్వర్యం, సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించండని సలహా ఇస్తారు. ఈ సమయంలో, జీవితంలో ఆనందం, శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయని నమ్ముతారు. అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మీ వ్రతం రోజున తీసుకునే చర్యలు మేలు చేస్తాయి. ఈ రోజున లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి, లక్ష్మి దేవికి బియ్యం, బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. ఇలా పూజించడం ద్వారా సాధకుడు రుణ విముక్తి పొందుతాడని నమ్ముతారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంతానం, ఐశ్వర్యం కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. వరలక్ష్మి ఉపవాసం ఉండాలంటే ఉదయాన్నే శుభ సమయంలో ఇంట్లో శ్రీ యంత్రాన్ని ప్రతిష్టించి పూజలో పాల్గొంటారు.వరలక్ష్మి వ్రతం రోజున ముత్తయిదువులకు తాంబూలాలు ఇస్తారు. దీంతో ఆ ఇంట్లో ప్రజల కోరికలన్నీ నెరవేరి సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వసిస్తారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం





**ఇబ్రహీంపట్నం ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలో వర్ష కొండ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తీరంగ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలని ముఖ్య ఉద్దేశంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బాయ్ లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జాతీయ జెండాను ఇచ్చి ప్రతి ఇంటిపైన జాతీయ జెండా పెట్టుకోవాలని తెలిపారు, ప్రజలు తమ ఇళ్లు మరియు కార్యాలయాలపై గర్వంగా జాతీయ జెండాను ప్రదర్శించాలని అన్నారు. జాతీయ అహంకార భావాన్ని పెంపొందించడానికి మరియు తిరంగా ఉన్నత స్థాయిని పెంపొందించడానికి 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు, ప్రజలు అందరు పాల్గొనలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పొన్నకంటి చిన్న వెంకటి, మీర గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజేందర్, భాస్కర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో వాటర్ ప్యూరి ఫైడ్ మిషన్ ఏర్పాటు చేసిన

### మాజీ సర్పంచ్, నల్ల బాపురెడ్డి





**మల్లాపూర్ ఆగస్త్ 14 (ప్రజామంటలు) :** సిర్పూర్ గ్రామంలోని జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో నల్ల బాపురెడ్డి మాజీ సర్పంచ్ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్యూరి ఫైడ్ మిషన్ ప్రారంభించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్ల అధ్యక్షుడు ఎలాల్ల జెలపతిరెడ్డి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి మాజీ ఎంపీపీ రాజన్న హెచ్ఎం శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జున పెంట శ్రీనివాస్, కోట సత్యం, గడ్డం శ్రీధర్, ఏనుగు మాధవరెడ్డి, కొత్తూరి సంతోష్, కొగురి నాగరాజు మరియు సిర్పూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే వసతి గృహాన్ని సందర్శించిన

### డాక్టర్ ఆకుల శ్రీనివాస్



**గొల్లపల్లి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** గొల్లపెల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జ్యోతి పూలే వసతి గృహంలో జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ సందర్శించి చుట్టు పరిసరాలను సందర్శించారు ఆహారంపై ఆరోగ్య విద్య పట్ల అవగాహన కల్పించారు. పరిసరాలను శు భ్రంగా ఉండాలని నీటిని నిలువ లేకుండా చూడవలెనని జ్వరము వాంతులు విరోచనాలు అయినప్పుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి చికిత్స చేసుకొని మందులు వాడవని తెలిపారు ఆర్ బిఎస్ కే టీం వచ్చినప్పుడు రక్త పరీక్షలు బలహీనత గల విద్యార్థులు ఐరన్ మాత్రలు వాడవని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లవకుమార్ సూపర్వైజర్ నరేందర్, ఏఎన్ఎం రజిత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల వంటావార్పు మా ఆకాంక్ష

## నెరవేరకుంటే జిల్లా స్థాయికి ఉద్యమాన్ని విస్తరిస్తాం

### జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జర్నలిస్టుల ఇళ్లస్థలాల సాధన కోసం గత 12 రోజులుగా చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలో భాగంగా బుధవారం దీక్షా స్థలంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులే స్వయంగా కూరగాయలు తరిగి వంటలు చేశారు. అనంతరం రోడ్డుపైనే సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం గత 15 రోజులుగా వివిధ రూపాలలో నిరసన తెలిపినప్పటికీ ప్రభుత్వానికి, నాయకులకు చీమకుట్టినట్లయినా లేదని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అవి పరిష్కారమయ్యేలా కృషి చేసే జర్నలిస్టులకే సమస్యలు వస్తే వాటిని తీర్చడానికి ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. తమ కలం, గళం ద్వారా ఎంతోమంది నాయకులను తయారు చేశామని అలాంటి నాయకులే జర్నలిస్టుల సేవలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోరికను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో తమ ఉద్యమాన్ని జిల్లా స్థాయికి విస్తరిస్థామని హెచ్చరించారు. జర్నలిస్టుల దీక్షలకు సారంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ జగదీష్, శ్రీనివాస్, తదితరులు సంఘీభావం తెలుపగా వంట వార్పు కార్యక్రమానికి గో సేన అసోసియేషన్ జిల్లా యూత్ అధ్యక్షులు కట్ట శివకుమార్ సహకరించారు.

# స్త్రీలను దేవతలుగా చూసే దేశం మనది

## అలాంటి దేశంలో మహిళలపై దాడులను సహించేదిలేదు

### గాంధీ జూడాల ఆందోళనకు మంత్రి సీతక్క సంఘీబావం




**సికింద్రాబాద్ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** కోల్ కతా లో ట్రైనీ డాక్టర్ పై జరిగిన హత్యాచారం ఘటన ను ప్రతి ఒక్కరు ఖండించాల్సిందే నని, స్త్రీలను దేవతలుగా చూసే మన దేశంలో ఇలాంటి దుశ్యర్యలకు స్థానం లేదని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. గాంధీ ఆసుపత్రిలో తమ నియోజకవర్గానికి చెందిన కొందరు పేషంట్లు ఉండటంతో వారిని పరామర్శించడానికి గాంధీకి వచ్చిన మంత్రి సీతక్క అక్కడ జూడాలు ఆందోళన చేస్తున్న శిభిరం వద్దకు వచ్చి, సంఘీబావం తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కోల్ కతా ఘటన తమను దిగ్ర్భాంతికి గురిచేసిందన్నారు. ఇప్పుడిప్పుడే మహిళలు ఇండ్ల నుంచి బయటకు వచ్చి ఆయా రంగాల్లో రాణిస్తున్నారని, ఇలాంటి హేయమైన ఘటనలు తిరిగి మహిళలను మధ్య యుగాలకు తీసుకువెళ్తాయన్నారు. తప్పు చేసిన నిందితులు ఎంతటి వారైన ఊపేక్షించకూడదన్నారు. చట్టం ముందు అంతా సమానులేనని అన్నారు. రాష్ట్రంలోని వైద్యులకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, తరగతి గదుల నుంచే మహిళలను గౌరవించాలని పాఠ్యాంశాల్లో చేర్చుతామన్నారు. మహిళల రక్షణ కు తీసుకునే భాధ్యత విషయంలో ప్రభుత్వానితో పాటు ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళల భద్రతపై కఠినమైన చట్టాలను రూపొందించడానికి సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి, తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. వెస్ట్ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కోల్ కతా ఘటనకు బాధ్యులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. పని చేసే ప్రదేశాల్లో మహిళల భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

**ఓపీ, ఎలెక్టివ్ ఓటీ సేవల బాయ్కట్:**

కోల్ కతా లో పీజీ డాక్టర్ పై జరిగిన హత్యాచారం ఘటనను నిరసిస్తూ బుధవారం గాంధీ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు అవుట్ పేషెంట్ విభాగం (ఓపీ) డ్యూటీలతో పాటు ఓటీ సేవలను బహిష్కరించారు. ఈసందర్బంగా గాంధీ మెయిన్ బిల్డింగ్ పోర్టికో వద్ద బైఠాయించి, ఆందోళన చేశారు. నిందితులను కఠినంగా శిక్షించేంత వరకు తమ ఆందోళన ఆగదన్నారు. వి వాంట్ జస్టిస్..డాక్టర్లపై దాడులు నశించాలి...అంటూ పెద్దగా నినదిస్తూ, ఆసుపత్రి, మెడికల్ కాలేజీ పరిసరాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.

## రాంబజార్ లో నూతన ఆర్యవైశ్య భవనం ప్రారంభం







**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** పట్టణములోనీ 46వ వార్డు రాంబజార్ లో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య సంఘ భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ . ముఖ్య అతిధులుగా హాజరైన ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మేన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ బొడ్ల జగదీష్, సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ, గౌరవ అధ్యక్షులు ఎర్రవెల్లి సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వైశ్య సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి గేదెలు ఆవులు, పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన సదస్సు



**గొల్లపల్లి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** గొల్లపల్లి మండలం లోని ఐకేపీ ఆద్వర్యంలో డీపీఎం వెంకటేష్, ఏపీఎం త్రివేణి పశువైద్యాధికారి రవీందర్ ల సమక్షంలో మహిళా సంఘాల సభ్యులకు పాడి పశువుల కొనుగోలుకు సంబంధించిన పశువుల బ్రీడ్ ఎంపిక అధిక పాల దిగుబడిని ఇచ్చే పశువుల లక్షణాలు: వాటికీ అందించాల్సిన దాన వాటికీ వచ్చే వ్యాధులు దూడల పెంపకం మొదలగు అంశాల పైన అవగాహనా కల్పించారు. డీపీఎం వెంకటేష్ మాట్లాడుతూ.... మహిళా శక్తి లో భాగంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి, ప్రభుత్వం పాలు మాంసం ఉత్పత్తుల పెంపకం పై దృష్టిసరించింది అని ఇలాంటి స్కీమ్స్ మహిళా సంఘ సభ్యులు ఉపయోగించుకోవాలని సూచించారు

# బాలిక తప్పిపోయింది

### జగిత్యాల టౌన్ పోలీస్ ను సంప్రదించండి



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** బుధవారం సాయంత్రం 6:00 గంటలకు జగిత్యాల న్యూ బస్టాండ్ లో ఒక పాప తప్పి పోయింది. వయసు 4-5 సం మధ్య ఉంటుంది. పాప వారి తల్లిదండ్రుల నుండి తప్పిపోయింది. ప్రస్తుతం జగిత్యాల టౌన్ పోలీస్ వారి వద్ద పోలీస్ స్టేషన్లో ఉన్నది. కావున ఈ పాప యొక్క తల్లిదండ్రులకు తెలిసే విధంగా ఈ మెసేజ్ చూసిన ప్రతి ఒక్కరు అన్ని వాట్సాప్ గ్రూప్ లలో ఇట్టి మెసేజ్ ని ఫార్వర్డ్ చేయగలరని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగిత్యాల టౌన్ ప్రకటనలో తెలిపారు వివరాలకు 8712656815 సెల్ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ
## పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ముువ్వెన్నెల జెండా మెరిసింది జగిత్యాల లో తిరంగా మురిసింది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తీరంగ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలని ముఖ్య ఉద్దేశంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో జగిత్యాల స్థానిక టౌన్ హాల్ నుంచి టవర్ వరకు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ధన్‌ఖర్ మాట్లాడుతూ, 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం భారతదేశ స్వాతంత్ర్యం, గర్వం మరియు విక్షిత్ భారత్ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అని అన్నారు. ప్రజలు తమ ఇళ్లు మరియు కార్యాలయాలపై గర్వంగా జాతీయ జెండాను ప్రదర్శించాలని అన్నారు. జాతీయ అహంకార భావాన్ని పెంపొందించడానికి మరియు తిరంగా ఉన్నత స్థాయిని పెంచడానికి 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ,ప్రజలు అందరు మరియు నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎసిఎస్ రాజు, అరవ లక్ష్మి, సీపెల్లి రవీందర్, లింగాంపెట శ్రీనివాస్, చీటీ చంద్రశేఖర్ రావు, సుధాకర్, భగవంత రావు, టాకుర్ కిషోర్ సింగ్, విద్య టాకుర్, బడే శంకర్, మదిషెట్టి మల్లేశం, లక్ష్మ రెడ్డి, నారాయణ రెడ్డి, వేముల పోచామల్లు, నరెందుల శ్రీనివాస్, సంపత్, గట్టిపెల్లి జ్ఞానేశ్వర్, బిట్టు, నాగరాజు, ప్రమోద్, విజయ్, సంపత్ రావు, బండారి మల్లికార్జున్, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగుల విద్యార్థులకు అండగా ఉంటా
## ప్రభుత్వంతో మాట్లాడి సహకారం అందేలా చూస్తా




**జమ్మికుంట ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** అన్ని అవయవాలు సక్రమంగా ఉండి కూడా పిల్లలు అల్లరి చేస్తే మనం విసుక్కుంటామని, అలాంటిది దివ్యాంగులైన పిల్లలకు విద్య నేర్పడం,కోచింగ్ ఇవ్వడం అనేది మామూలు విషయం కాదని దాన్ని నిర్వహిస్తున్న,శిక్షణ ఇస్తున్న సిబ్బంది గొప్ప మనసు గల వారిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని 8వ వార్డులో గల సాయి మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించినటువంటి వంటగదిని,పాఠశాలలో మరమ్మత్తు చేసిన ఇతర వాటిని ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువారం ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈరోజే మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేయడం పట్ల ప్రణవ బాబు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇలాంటి పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి కావలసిన సహాయాన్ని అందేలా చూస్తానని తెలిపారు.అంతేకాకుండా ఇలాంటి పాఠశాలను నిర్వహిస్తున్నటువంటి బుచ్చి రాములు ఆ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని అనే ప్రత్యేకంగా అభినందించారు.ఈ పాఠశాలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న దాతను కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగుల పాఠశాలల పట్ల ప్రతి నెల వారికి సమయానికి జీత భత్యాలు అందేలా చూస్థానని అన్నారు.గతంలో మాజీ ఎంపీ స్వర్గీయ రాజేశ్వర్ రావు ఈ పాఠశాల కోసం ప్రభుత్వంతో మాట్లాడి 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారని,పాఠశాల నిర్మాణం కోసం కృషి చేశారని, వొడితల కుటుంబం అంటే మంచితనానికి మారుపేరని పాఠశాల నిర్వాహకులు కొనియాడారు. మన మధ్య మాజీ రాజ్య సభ్యులు స్వర్గీయ వోడితల రాజేశ్వర్ రావు మన మధ్య లేకపోయినా ఆయన మనువడు రాజకీయ వారసుడిగా ప్రణవ్ బాబు ఆయనలో చూసుకుంటున్నమని అన్నారు.

# న్యూ క్రియేషన్ స్కూల్ లో హర్ ఘర్ తిరంగ



**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో స్ఫూర్తి పొందిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని న్యూ క్రియేషన్ స్కూల్ రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహంతో, దేశభక్తితో జరుపుకుంది. తొలిరోజు హైదరాబాద్‌లోని సంగీత నాట్య కళా అకాడమీకి చెందిన విజయ భాస్కర్ నేతృత్వంలోని 5గురు సంగీత విద్వాంసులు శాస్త్రీయ వాయిద్యాలతో దేశభక్తి గీతాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. రెండో రోజు ముఖ్య అతిథిగా ట్రస్మా రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, గౌరవ అతిథిగా కవి నక్క సురేష్ పాల్గొన్నారు. శ్రీ అరబిందోతో సహా స్వాతంత్ర్య సమరయోధులు, కవుల కృషిని ఎత్తిచూపుతూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఊహించిన మొదటి వ్యక్తి - దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడు - తన రచనలు, తత్వశాస్త్రంతో తరాలను ప్రేరేపించారు - దేశభక్తి నిస్వార్థ స్ఫూర్తిని మూర్తీభవించింది - భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసింది. కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించారు. - భారత జాతీయ సైన్యాన్ని ధైర్యంగా, నమ్మకంతో నడిపించారు - భారత స్వాతంత్ర్యం కోసం అకుంఠిత దీక్షతో పోరాడారు - స్వేచ్ఛా భారతదేశం గురించి తన దృష్టితో లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చాడు - త్యాగం దేశభక్తి స్ఫూర్తిని మూర్తీభవించింది - భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా మిగిలిపోయింది. న్యూ క్రియేషన్ స్కూల్, శ్రీ అరబిందో స్కూల్, ఏకశిల పబ్లిక్ స్కూల్‌కు చెందిన 500 మంది చిన్నారులు సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి రుద్రమదేవి విగ్రహం సర్కిల్ వరకు దేశభక్తి నినాదాలు, జాతీయ గర్వాన్ని చాటుతూ తిరంగ యాత్రతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం సెల్ఫీ సెషన్‌తో ముగిసింది, ఇక్కడ పిల్లలు హర్ ఘర్ తిరంగతో ఫోటోలను వెబ్‌సైట్‌లకు అప్‌లోడ్ చేసి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వంశీ, కిరణ్మయి మరియు చంద్రశేఖర్ నేతృత్వంలోని న్యూ క్రియేషన్ స్కూల్ బృందం, సిబ్బంది అందరి నుండి విశేషమైన మద్దతుతో కార్యక్రమం మొత్తం విజయవంతంగా నిర్వహించారు.

# సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తా....
### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణం మరియు అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర్ రావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,ప్రజాప్రతినిదులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ పేదల పాలిట వరం అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగిందన్నారు. తాగు నీటి కోసం 14 కోట్ల తో 14 లక్షల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింద గుర్తు చేశారు. సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా అన్నారు. సేవ చేసే ఉద్దేశం తోనే రాజకీయాలకి వచ్చాను అన్నారు ఎమ్మెల్యే.

# గురుకులంలో మృతి చెందిన విద్యార్థుల
## కుటుంబాలకు డిప్యూటీ సిఎం హామీ
### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో మృతిచెందిన గణాదిత్య, అనురుద్ అను విద్యార్థుల కుటుంబాలకు తల ఐదు లక్షల నష్టపరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దాపూర్ గురుకులంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలపై స్పందించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంతో గురుకులాన్ని సందర్శించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం మరియు ఉద్యోగాలతో పాటు గురుకులంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుకు ధన్యవాదాలు ఆయన తెలిపారు. నష్ట పరిహారం, ఉద్యోగం భాదితులకు తొందరలో అందించాలని పేట భాస్కర్ తో పాటు నాయకులు అల్లూరి మహిందర్ రెడ్డి, కొంతం రాజం, అన్నం అనీల్, ఎలిశేట్టి గంగారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఇట్యాల రాజేందర్, గొరుమంతుల ప్రవీణ్, శనిగరపు రాజేష్ లు కోరారు.

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన 'వెంకయ్య'



**మెట్ పల్లి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫుల్ అడిషనల్ చార్జ్ ( ఎఫ్ ఏ సి) ప్రిన్సిపాల్ గా కే. వెంకయ్య బుధవారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కళాశాల కమీషనర్ ఏ. దేవసేన ఐ.ఏ.ఎస్ జారీ చేసిన ఉత్తర్వులతో పాటు రీజినల్ డైరెక్టర్లు డాక్టరు రాజేంద్ర సింగ్, డాక్టరు యాదగిరిల సూచనల మేరకు వేంకయ్య కళాశాల (ఎఫ్ ఏ సి) ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూం కళాశాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దామని బోధన,బోధనేతర సిబ్బందికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ "చరిత్ర" సహాయ ఆచార్యులు దేవన్న,కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ శాఖ ఇంచార్జి మనోజ్ కుమార్,లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య,బోధనేతర సిబ్బంది లక్ష్మి నారాయణ, బాబు, శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో దేశభక్తిని చాటేందుకు
## ఘనంగా హర్ ఘర్ తీరంగా ర్యాలీ



**భీమదేవరపల్లి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ప్రజల్లో దేశభక్తిని చాటేందుకు బుధవారం మండలంలోని ముల్కనూరులో బీజేపీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్, ఎస్ఆర్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ పతాకాలను చేత పట్టుకొని ర్యాలీలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు దొంగల కొమురయ్య, దుర్గాసింగ్, మాచర్ల కుమార్, గండు సారయ్య, ఊసకోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, మేకల రాజు, రాణాప్రతాప్, అయిత సాయి, తీగల రాజు, పిల్లి రవీందర్, వికాస్, వీరన్న, నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఈఎంటిగా విద్యాసాగర్ ఎన్నిక



**ఎల్కతుర్తి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రేణికుంట్ల విద్యాసాగర్ గారు రాష్ట్రంలో ఏ ఎం ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ లో నిర్వహించిన అత్యుత్తమ ముందస్తు ప్రధమ చికిత్స అందించిన వారిని రాష్ట్రవ్యాప్తంగా సెలెక్ట్ చేయగా అందులో స్టార్ ఈఎంటిగా మన మండలం ఈ ఎంటి విద్యాసాగర్ సెలెక్ట్ అయ్యాడు ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ హన్మకొండ జిల్లా ఇన్చార్జ్ లక్ష్మణ్ అదేవిధంగా తోటి పైలెట్లు ఈఎంటిలు అభినందలు తెలియజేశారు.




హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కీ.శే. వనపర్తి వెంకటయ్య చారి సతీమణి వనపర్తి ప్రమీలను 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ జానపద, ఆదివాసీ సంస్కృతి, కళారూపాలను రక్షించాలి



**హైదారాబాద్ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జానపద, ఆదివాసీ కళారూపాలను సంరక్షించాలనీ హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యులర్) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మురళీధ రావు దేశ్పాండే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తర తరాలుగా వార సత్వ సంపదగా వస్తు న్న విభిన్న కళా రూపాలు, సాహిత్యం, సంగీతం, జానపద నృత్యాలు, పురాణ ఇతిహాసాల ఆధారంగా ప్రదర్శించే భాగవతాలు, చిందులరామాయణం యక్షగానం లాంటి పలు కళా సంపద ను రక్షించందు కు, వాటిని పునరుద్ధరించాటానికి ప్రభుత్వాలు ఒక ప్రణాళిక రూపొందించి ప్రకటించాలని హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యులర్) పార్టీ డిమాండ్ చేస్తుంది.

## నేడే సిసిసి జనగామ యూట్యూబ్ చానెల్ లో "ముదురు మొగుడు - ముద్దుల పెళ్ళాం" షాట్ ఫిలిం విడుదల






**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా కేంద్రంగా ప్రారంబించిన కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) యూట్యూబ్ ఛానల్ లో ఈనెల 15న విడుదలకానున్న ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 1 తమ్మినెల్ బుధవారం జనగామలో విడుదల చేశారు. గ్రామీణ నేపథ్యంలో ఒక సాదారణ కుటుంబం పరిస్థితులను ఇతివృత్తంగా చేసుకుని ఫిలిం కొనసాగుతుంది. కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఒపి, ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను, నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, యాదగిరి, జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, కొట్టె శ్రీలత, లగిశెట్టి ప్రభాకర్, పోషమ్మ, కోట బిక్షపతి, ఎల్లస్వామి తదితరులు నటించారు. త్వరలోనే పార్ట్ 2 కూడా విడుదల చేస్తామని, ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేస్తున్న ఈ షాట్ ఫిలిం అందరు వీక్షించాలని, లైక్, కామెంట్, షేర్ చేయాలని సబ్స్క్రయిబ్ చేసుకోవడం మరచిపొవద్దని కార్యనిర్వాహకులు జి. కృష్ణ కోరారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణం మరియు అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు చేపట్టాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజామంటలు) :** ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు తాము గత 11 ఏళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్నామని తమకు ఇప్పటివరకు బదిలీలు గాని ప్రమోషన్లు గాని ఇవ్వలేదని వారు వాపోయారు బదిలీలతోపాటు 010 ద్వారా వేతనాలు చెల్లించడం ప్రమోషన్లు ఇవ్వడం కారుణ్య నియామకాలు చేపట్టడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అన్వర్ పాషా కే రవి తిరుపతిరెడ్డి సూర్య భగవాన్ భాగ్యలక్ష్మి సంధ్యారాణి తిరుపతి భవాని అజీమ్ అమీన్ శంషొద్దీన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు జాతీయ జెండా అందజేసిన అసిస్టెంట్ సూపరెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ కిరణ్ రెడ్డి



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ అండ్ టూరిజం శాఖ ఆదేశం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు జాతీయ జెండా అందజేసిన జగిత్యాల అసిస్టెంట్ సూపరైండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ కిరణ్ రెడ్డి మరియు పోస్టు ఆఫీసు అధికారులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క భారతీయుడు వారి ఇంటి పై జాతీయ జెండా ఎగుర వేసి, దేశ ఐక్యతను, దేశ భక్తి నీ చాటాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల పోస్ట్ మాస్టర్ హనుమాండ్లు, పోస్ట్ మెన్ సిలివేరి రమేష్, మెయిల్ ఓవర్సీస్ గోపి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించిన విశ్వబ్రాహ్మణులు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో విశ్వబ్రాహ్మణల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలను పండుగగా భావించి బుధవారం నిర్వహించారు. పాడిపంట చల్లగా ఉండాలని మొక్కులు సమర్పించుకున్నారు.డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు బ్రహ్మాచారి, రవీందర్ చారి, శంకరయ్య,సతీష్, చీర్లవంచ అనిల్, కందుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చేవరకు వెన్నంటే ఉంటా

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు పొందే వరకు వారి వెన్నంటే ఉంటానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం గత 12 రోజులుగా నిరవదిక నిరసన దీక్ష చేపట్టిన జర్నలిస్టులు బుధవారం దీక్షా స్థలంలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసనను తెలిపారు. దీక్షకు విచ్చేసి సంఘీభావం తెలిపిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.... తాను రాజకీయల్లోకి వచ్చిన నాటి నుండి ఇళ్ల స్థలాల కోసం జగిత్యాల జర్నలిస్టుల డిమాండ్ వినిపిస్తుందన్నారు. జర్నలిస్టులు కొత్తగా అడిగింది ఎం లేదని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు హామీ ఇచ్చిందన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ నెరవేరకుండా కొంతమంది నాయకులు అడ్డుపడుతున్నారని తెలిసిందని ఈ పద్ధతి మానుకోవాలని హితవు పలికారు. జర్నలిస్టుల న్యాయమైన కోరిక తీరేవరకు తాను వెన్నంటే ఉంటానన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేయడమే కాకుండా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ద్వారా కూడా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇచ్చే రాయితీ రైల్వే పాసులను పునరుద్ధరించాలని ఎంపీ కి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కృష్ణ హరి, బీజేపీ సీనియర్ నాయకులు చిలుకమర్రి మదన్ మోహన్, దశరథ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..



**కోరుట్ల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు 5,36,400 ఐదు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రజలు అనుకోకుండా ప్రమాదాలకు గురి అయిన సందర్భంలో ఆర్థికంగా లేని వ్యక్తులను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఉందని, దానిని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీడీ కార్మికులు, ప్రతిరోజు పని చేసుకునే కూలీలు ఉన్నారని వారికి అందుబాటులో ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.




**ఇటీవలే జనగామ అర్బన్ సిఐ గా బదిలీపై వచ్చిన దామోదర్ రెడ్డి కి సాధారంగా స్వాగతం పలికిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేముల మల్లేష్,డిసిసి కార్యదర్శి ఈదులకంటి వెంకట్ రెడ్డి,మాజి సర్పంచ్,మాజి ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్.**



**ఢిల్లీ నుండి వీరుడిలా విజయాన్ని మోసుకొొచ్చిన ఎస్సీ వర్గీకరణ విజయ సారధి, మహాజన నేత మందకృష్ణ మాదిగ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ.**

## బీజేవైఎం జనగామ ఆధ్వర్యంలో సామూహిక జనగణమన గీతాలాపన

**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూపార్క్ వద్ద బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులు, యువతీ యువకులతో సామూహిక జనగణమన గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలకు భారతజాతి మొత్తం సిద్ధమైనదని ఈ వేడుకలను ప్రతి భారత పౌరుడు ఉత్సహంగా జరుపుకోవాలని, పల్లె నుండి పట్నం వరకు సంబురాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. భరతమాత బానిస సంకెళ్లు తెంచడానికి నేతాజీ–షాహిద్ భగత్ సింగ్ – చంద్రశేఖర్ ఆజాద్ వంటి విరయోధులు ఉరి కొయ్యలను ముద్దాడారాని అన్నారు. త్యాగాలను నిరంతరం తల్చుకోవడం వారిని స్మరించుకొవడం బాధ్యతని అన్నారు, ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవం రోజు తమ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరావేసి సెల్ఫీలు తీసుకొని సామజిక మధ్యమాల్లో పంచుకువాలని జాతి కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులను పుష్పాంజలి ఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్ర గుప్తా, ఉడుగుల రమేష్, పవన్ శర్మ పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 77 వసంతాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 15 జరగనున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారు.అనంతరం ధర్మకంచ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కు ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విచ్చేసి ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. 9:35 నుంచి 9:40లోపు పోలీస్ శాఖ వారిచే అతిథి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం 9:40 నుంచి 9:50 లోపు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ కార్యక్రమం 9:50 నుంచి పది గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారు. 10 గంటల నుంచి 10:50 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో దేశభక్తిని స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ. 10:50 నుంచి 11:20 వరకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేయడం జరుగుతుంది. తదనంతరం 11:20 నుంచి 11:30 వరకు ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ల సందర్శన ఉంటుంది.

## విద్యారంగ సమస్యలకు 5,000 కోట్ల కేటాయించాం



**హైదరాబాద్, (ప్రజా మంటలు) :** రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రతి జిల్లా కలెక్టరు, శాసనసభ్యులు, విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు పొన్నం ప్రభాకర్. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించామని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోంది, త్వరలోనే విద్యార్థులకు శుభవార్త చెప్తామన్నారు పొన్నం ప్రభాకర్.విద్యారంగ సమస్యలకు 5,000 కోట్ల రూపాయలు కేటాయించామని, అసౌకర్యాలతో ఉన్న అన్ని విద్యాసంస్థలకు స్థలాల కేటాయింపు జరిపి పక్క భవనల నిర్మాణం చేపడతామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. అంతేకాకుండా.. హుస్నాబాద్ నియోజకవర్గంలో 42 రైతు వేదికల ద్వారా యువ రైతులకు విజ్ఞప్తి చేస్తున్నన్నారు. యువరైతులకు వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం తరపున అవసరమైన రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని, హుస్నాబాద్ లో యువరైతులకు వ్యవసాయ ఆధారిత పథకాలకు అవసరమైన రుణాలు ఇప్పించేందుకు నేను, యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్.

## జిల్లా కలెక్టర్ లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్



- ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను నిత్యం పరిశీలించాలి,
- స్వచ్ఛదనం.. పచ్చదనం నిరంతర ప్రక్రియ

**జగిత్యాల్, ఆగస్టు 14(ప్రజా మంటలు ) :** ప్రజారోగ్యంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం.. పచ్చదనం తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం మాట్లాడారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ నిర్ధారణకు వైద్య ఆసుపత్రిలో రక్త పరీక్షలు ఎక్కువ సంఖ్యలో చేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎవరికైతే దవాఖాన సేవలు అవసరమవుతాయో వారికే అందించాలని పేర్కొన్నారు.

రోగులు అందరూ హాస్పిటల్లో ఉండాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారుహౌఈ విషయంలో ప్రైవేట్ ఆస్పత్రులపై నిఘా ఉంచాలని అవసరమైన కేసులను మాత్రమే అడ్మిట్ అయ్యేలా చూడాలని, అనవసరంగా రక్తం ఎక్కించడం ఇతర మెడిసిన్లు ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు.

డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను పరిశీలించాలని నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారింట్లో అందరికీ రక్తం పరీక్షలు చేయించి అవసరమైన వైద్యం అందించాలని ఆదేశించారు.

గురుకుల విద్యాలయాలు హాస్టల్స్ ను జిల్లా అధికారులు సందర్శించాలని అక్కడ దోమల నియంత్రణకు ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించాలని పిల్లలు ప్రతిరోజు టిఫిన్, భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలని, నిల్వ ఉన్న ఆహారం తీసుకోవద్దని వారికి వివరించాలని ఆదేశించారు.

ప్రతి శుక్రవారం డ్రైడేగా,హౌఅలాగే ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమాలను కొనసాగించాలని ఆదేశించారు. ఇటీవల కార్యక్రమం విజయవంతం కృషిచేసిన అధికారుల అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం రానున్న నెలల్లో నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.

వన మహోత్సవంలో భాగంగా ఆయా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మొక్కలకు జియో ట్యాగింగ్ చేసి సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు పరిశుభ్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ దవఖానల్లో రోగులకు సంఖ్య కనుగుణంగా బెడ్ల సంఖ్య పెంచాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లోహౌకలెక్టర్ సత్య ప్రసాద్ లోకల్ బాడీ కలెక్టర్ బిసి వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేరు అధికారులు మరియు డీఎంహెచ్ఓ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కు గురైన 2 సంవత్సరాల బాలుడి కేసును
## 16 గంటల్లో చేదించిన జిల్లా పోలీసులు కిడ్నాపర్ అరెస్ట్
### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ఆగస్టు 14 (ప్రజా మంటలు) :** మంగళ వారం సాయంత్రం మెట్ పల్లి పట్టణం లో ని దుబ్బావాడ లో సాయంత్రం 6:30 గంటల కు 2 సంవత్సారాల వయస్సు గల అబ్బుయి, తన అక్క వయస్సు:7 సం,, తో పాటు ఉండగా పల్సర్ బైక్ పై ఒక గుర్తు తెలియని వ్యక్తి, మొఖానికి మస్కు ధరించి వచ్చి బాలుడి అక్కకు రూ.20 ఇచ్చి ఎదైన కొనుక్కొని తినుమని పంపి, అట్టి బాలుడిని బైక్ పై ఎక్కించికొని అక్కడి నుంచి పారిపోగా, అట్టి బాలుని అక్క తన తమ్ముని వద్దకు రాగ తన తమ్ముడుని బైక్ పై ఎక్కించుకొని పారిపోవడం చూసి వెంటనే తన తల్లిదండ్రుల వద్దకు వచ్చి జరిగిన విషయం చెప్పడం జరిగింది. డయల్–100 ద్వార అట్టి బాలుని తల్లిదండ్రులు మేట్ పల్లి పొలిస్ స్టేషన్ కు సమచారం ఇచ్చి, సంఘటన గురించి పిర్యధు చేయగా, పొలిస్ వారు కేసు నమోదు చేయటం జరిగింది.

వెంటనే జిల్లా ఎస్పి అశోక్ కుమర్ ఆదేశాల మేరకు మేట్ పల్లి డి ఎస్ పి అయిన ఉమ మహేశ్వర్ పర్యవేక్షణ లో మెట్పల్లి సి ఐ నిరంజన్ రెడ్డి, కొరుట్ల సీఐ బి.సురెష్ మరియు సి సి ఎస్ సీఐ లక్ష్మి నారయణ, మెట్పల్లి ఇబ్రహింపట్నం, మల్లపూర్ లకు చెందిన చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు ఎస్ ఐ లు మరియు స్పెషల్ పార్టి సిబ్బంది లను 6 బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ అయిన బాలుడిని గురించి మరియు నిందితుని గురించి




గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం మధ్యహ్నం 2 గంటల సమయం లో వెంకట్రావు పెట్ శివారు లో ఒక వ్యక్తి బైక్ పై బాలున్ని తీసుకవెల్లుతుండగా, పొలిస్ వారు అతనిని పట్టుకొని బాలుడిని సురక్షితంగా తీసుకొనిరావడం జరిగింది.

**16 గంటలలో కిడ్నప్ కేసును ఛేదించిన పొలిస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అశోక్ కుమర్ అభినందించారు.**

ఇట్టి సమావేశం లో మేట్పల్లి డి ఎస్ పి అయిన ఉమ మహేశ్వర్, మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, కొరుట్ల సీఐ బి.సురెష్ మరియు సి సి ఎస్ సిఐ లక్ష్మి నారయణ, మెట్పల్లి ఇబ్రహింపట్నం, మల్లపూర్ లకు చెందిన చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు ఎస్ ఐలు మరియు స్పెషల్ పార్టి సిబ్బంది పాల్గొన్నారు.





## రేకొండలో ఉచిత మెగా వైద్య శిబిరం
### 327 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**చిగురుమామిడి ఆగస్త్ 14 (ప్రజామంటలు) :** ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్, సుసన్న ఫౌండేషన్ మరియు శ్రీనివాస విజన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సామాజిక వేత్త తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జన్నాపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై సందర్శించి వైద్య పరీక్షలు చేసుకొని వైద్య బృందాన్ని అభినందించారు. శిబిరంలో 327 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఎక్స్–రే, ఇసిజి, కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేశామని చెప్పారు. ఈ మెడికల్ క్యాంపులో ఎక్సరే, ఈసీజీ, దంత పరీక్షలు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో క్యాంపు కోఆర్డినేటర్ జయరాజు మరియు తోటపల్లి ఎలీషా కార్యదర్శి అజయ్ కుమార్,తాజా మాజీ సర్పంచ్ పిట్టల రజిత–శ్రీనివాస్ , ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి, డాక్టర్స్: వాణి , భారత్, అజయ్, మనోజ్ఞ, సంపత్ మరియు సౌజన్య, ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ కుసుమ ఫార్మసీ,స్వామి, సమూయేలు, నరసింహ, సన బేగం, రవి, సుబ్రహ్మణ్యం, చెంచాల రవి, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ
## పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** మువ్వెన్నెల జెండా మెరిసింది జగిత్యాల లో తిరంగా మురిసింది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తీరంగ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలని ముఖ్య ఉద్దేశంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో జగిత్యాల స్థానిక టౌన్ హాల్ నుంచి టవర్ వరకు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ధన్‌ఖర్ మాట్లాడుతూ, 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమం భారతదేశ స్వాతంత్ర్యం, గర్వం మరియు విక్షిత్ భారత్ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అని అన్నారు. ప్రజలు తమ ఇళ్లు మరియు కార్యాలయాలపై గర్వంగా జాతీయ జెండాను ప్రదర్శించాలని అన్నారు. జాతీయ అహంకార భావాన్ని పెంపొందించడానికి మరియు తిరంగా ఉన్నత స్థాయిని పెంచడానికి 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ,ప్రజలు అందరు మరియు నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎసిఎస్ రాజు, అరవ లక్ష్మి, సీపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, చీటీ చంద్రశేఖర్ రావు, సుధాకర్, భగవంత రావు, టాకుర్ కిషోర్ సింగ్, విద్య టాకుర్, బడే శంకర్, మదిషెట్టి మల్లేశం, లక్ష్మ రెడ్డి, నారాయణ రెడ్డి, వేముల పోచామల్లు, నరెందుల శ్రీనివాస్, సంపత్, గట్టిపెల్లి జ్ఞానేశ్వర్, బిట్టు, నాగరాజు, ప్రమోద్, విజయ్, సంపత్ రావు, బండారి మల్లికార్జున్, అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగుల విద్యార్థులకు అండగా ఉంటా
## ప్రభుత్వంతో మాట్లాడి సహకారం అందేలా చూస్తా




**జమ్మికుంట ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** అన్ని అవయవాలు సక్రమంగా ఉండి కూడా పిల్లలు అల్లరి చేస్తే మనం విసుక్కుంటామని, అలాంటిది దివ్యాంగులైన పిల్లలకు విద్య నేర్పడం,కోచింగ్ ఇవ్వడం అనేది మామూలు విషయం కాదని దాన్ని నిర్వహిస్తున్న,శిక్షణ ఇస్తున్న సిబ్బంది గొప్ప మనసు గల వారిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని 8వ వార్డులో గల సాయి మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించినటువంటి వంటగదిని,పాఠశాలలో మరమ్మత్తు చేసిన ఇతర వాటిని ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువారం ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈరోజే మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేయడం పట్ల ప్రణవ బాబు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇలాంటి పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి కావలసిన సహాయాన్ని అందేలా చూస్తానని తెలిపారు.అంతేకాకుండా ఇలాంటి పాఠశాలను నిర్వహిస్తున్నటువంటి బుచ్చి రాములు ఆ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని అనే ప్రత్యేకంగా అభినందించారు.ఈ పాఠశాలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న దాతను కొనియాడారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగుల పాఠశాలల పట్ల ప్రతి నెల వారికి సమయానికి జీత భత్యాలు అందేలా చూస్థానని అన్నారు.గతంలో మాజీ ఎంపీ స్వర్గీయ రాజేశ్వర్ రావు ఈ పాఠశాల కోసం ప్రభుత్వంతో మాట్లాడి 3 ఎకరాల స్థలాన్ని కేటాయించారని,పాఠశాల నిర్మాణం కోసం కృషి చేశారని, వొడితల కుటుంబం అంటే మంచితనానికి మారుపేరని పాఠశాల నిర్వాహకులు కొనియాడారు. మన మధ్య మాజీ రాజ్య సభ్యులు స్వర్గీయ వోడితల రాజేశ్వర్ రావు మన మధ్య లేకపోయినా ఆయన మనువడు రాజకీయ వారసుడిగా ప్రణవ్ బాబు ఆయనలో చూసుకుంటున్నమని అన్నారు.

# న్యూ క్రియేషన్ స్కూల్ లో హర్ ఘర్ తిరంగ

**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో స్ఫూర్తి పొందిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని న్యూ క్రియేషన్ స్కూల్ రెండు రోజుల పాటు ఎంతో ఉత్సాహంతో, దేశభక్తితో జరుపుకుంది. తొలిరోజు హైదరాబాద్‌లోని సంగీత నాట్య కళా అకాడమీకి చెందిన విజయ భాస్కర్ నేతృత్వంలోని 5గురు సంగీత విద్వాంసులు శాస్త్రీయ వాయిద్యాలతో దేశభక్తి గీతాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. రెండో రోజు ముఖ్య అతిథిగా ట్రస్మా రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, గౌరవ అతిథిగా కవి నక్క సురేష్ పాల్గొన్నారు. శ్రీ అరబిందోతో సహా స్వాతంత్ర్య సమరయోధులు, కవుల కృషిని ఎత్తిచూపుతూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని ఊహించిన మొదటి వ్యక్తి - దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడు - తన రచనలు, తత్వశాస్త్రంతో తరాలను ప్రేరేపించారు - దేశభక్తి నిస్వార్థ స్ఫూర్తిని మూర్తీభవించింది - భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసింది. కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించారు. - భారత జాతీయ సైన్యాన్ని ధైర్యంగా, నమ్మకంతో నడిపించారు – భారత స్వాతంత్ర్యం కోసం అకుంఠిత దీక్షతో పోరాడారు – స్వేచ్ఛా భారతదేశం గురించి తన దృష్టితో లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చాడు - త్యాగం దేశభక్తి స్ఫూర్తిని మూర్తీభవించింది - భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా మిగిలిపోయింది. న్యూ క్రియేషన్ స్కూల్, శ్రీ అరబిందో స్కూల్, ఏకశిల పబ్లిక్ స్కూల్‌కు చెందిన 500 మంది చిన్నారులు సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి రుద్రమదేవి విగ్రహం సర్కిల్ వరకు దేశభక్తి నినాదాలు, జాతీయ గర్వాన్ని చాటుతూ తిరంగ యాత్రతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమం సెల్ఫీ సెషన్‌తో ముగిసింది, ఇక్కడ పిల్లలు హర్ ఘర్ తిరంగతో ఫోటోలను వెబ్‌సైట్‌లకు అప్‌లోడ్ చేసి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వంశీ, కిరణ్మయి మరియు చంద్రశేఖర్ నేతృత్వంలోని న్యూ క్రియేషన్ స్కూల్ బృందం, సిబ్బంది అందరి నుండి విశేషమైన మద్దతుతో కార్యక్రమం మొత్తం విజయవంతంగా నిర్వహించారు.



# సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యం గా పనిచేస్తా....
## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణం మరియు అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర్ రావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,ప్రజాప్రతినిదులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ పేదల పాలిట వరం అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగిందన్నారు. తాగు నీటి కోసం 14 కోట్ల తో 14 లక్షల లీటర్ల ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింద గుర్తు చేశారు. సేవే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా అన్నారు. సేవ చేసే ఉద్దేశం తోనే రాజకీయాలకి వచ్చాను అన్నారు ఎమ్మెల్యే.

# గురుకులంలో మృతి చెందిన విద్యార్థుల
## కుటుంబాలకు డిప్యూటీ సిఎం హామీ
### ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో మృతిచెందిన గణాదిత్య, అనురుద్ అను విద్యార్థుల కుటుంబాలకు తల ఐదు లక్షల నష్టపరిహారం, ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దాపూర్ గురుకులంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలపై స్పందించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం జిల్లా ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగంతో గురుకులాన్ని సందర్శించారు. ఈసందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం మరియు ఉద్యోగాలతో పాటు గురుకులంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుకు ధన్యవాదాలు ఆయన తెలిపారు. నష్ట పరిహారం, ఉద్యోగం భాదితులకు తొందరలో అందించాలని పేట భాస్కర్ తో పాటు నాయకులు అల్లూరి మహిందర్ రెడ్డి, కొంతం రాజం, అన్నం అనీల్, ఎలిశేట్టి గంగారెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఇట్యాల రాజేందర్, గొరుమంతుల ప్రవీణ్, శనిగరపు రాజేష్ లు కోరారు.

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీ
## బాధ్యతలు చేపట్టిన 'వెంకయ్య'



**మెట్ పల్లి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫుల్ అడిషనల్ చార్జీ ( ఎఫ్ ఏ సి) ప్రిన్సిపాల్ గా కే. వెంకయ్య బుధవారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కళాశాల కమీషనర్ ఏ. దేవసేన ఐ.ఏ.ఎస్ జారీ చేసిన ఉత్తర్వులతో పాటు రీజినల్ డైరెక్టర్లు డాక్టరు రాజేంద్ర సింగ్, డాక్టరు యాదగిరిల సూచనల మేరకు వేంకయ్య కళాశాల (ఎఫ్ ఏ సి) ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూం కళాశాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దామని బోధన,బోధనేతర సిబ్బందికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ "చరిత్ర" సహాయ ఆచార్యులు దేవన్న,కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ శాఖ ఇంచార్జి మనోజ్ కుమార్,లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య,బోధనేతర సిబ్బంది లక్ష్మి నారాయణ, బాబు, శ్రీనివాస్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో దేశభక్తిని చాటేందుకు
## ఘనంగా హర్ ఘర్ తీరంగా ర్యాలీ



**భీమదేవరపల్లి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ప్రజల్లో దేశభక్తిని చాటేందుకు బుధవారం మండలంలోని ముల్కనూరులో బీజేపీ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్, ఎస్ఆర్టీ జూనియర్ కళాశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ పతాకాలను చేత పట్టుకొని ర్యాలీలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు దొంగల కొమురయ్య, దుర్గాసింగ్, మాచర్ల కుమార్, గండు సారయ్య, ఊసకోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, మేకల రాజు, రాణాప్రతాప్, అయిత సాయి, తీగల రాజు, పిల్లి రవీందర్, వికాస్, వీరన్న, నవీన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఈఎంటిగా
## విద్యాసాగర్ ఎన్నిక



**ఎల్కతుర్తి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రేణికుంట్ల విద్యాసాగర్ గారు రాష్ట్రంలో ఏ ఎం ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ లో నిర్వహించిన అత్యుత్తమ ముందస్తు ప్రధమ చికిత్స అందించిన వారిని రాష్ట్రవ్యాప్తంగా సెలెక్ట్ చేయగా అందులో స్టార్ ఈఎంటిగా మన మండలం ఈ ఎంటి విద్యాసాగర్ సెలెక్ట్ అయ్యాడు ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ హన్మకొండ జిల్లా ఇన్చార్జ్ లక్ష్మణ్ అదేవిధంగా తోటి పైలెట్లు ఈఎంటిలు అభినందలు తెలియజేశారు.




హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కీ.శే. వనపర్తి వెంకటయ్య చారి సతీమణి వనపర్తి ప్రమీలను 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ జానపద, ఆదివాసీ సంస్కృతి, కళారూపాలను రక్షించాలి



**హైదారాబాద్ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జానపద, ఆదివాసీ కళారూపాలను సంరక్షించాలనీ హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యులర్) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మురళీధ రావు దేశ్పాండే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తర తరాలుగా వార సత్వ సంపదగా వస్తు న్న విభిన్న కళా రూపాలు, సాహిత్యం, సంగీతం, జానపద నృత్యాలు, పురాణ ఇతిహాసాల ఆధారంగా ప్రదర్శించే భాగవతాలు, చిందులరామాయణం యక్షగానం లాంటి పలు కళా సంపద ను రక్షించందు కు, వాటిని పునరుద్ధరించాటానికి ప్రభుత్వాలు ఒక ప్రణాళిక రూపొందించి ప్రకటించాలని హిందూస్థాని అవామ్ మోర్చా (సెక్యులర్) పార్టీ డిమాండ్ చేస్తుంది.

## నేడే సిసిసి జనగామ యూట్యూబ్ చానెల్ లో "ముదురు మొగుడు - ముద్దుల పెళ్ళాం" షాట్ ఫిలిం విడుదల






**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా కేంద్రంగా ప్రారంబించిన కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) యూట్యూబ్ ఛానల్ లో ఈనెల 15న విడుదలకానున్న ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 1 తమ్మినెల్ బుధవారం జనగామలో విడుదల చేశారు. గ్రామీణ నేపథ్యంలో ఒక సాదారణ కుటుంబం పరిస్థితులను ఇతివృత్తంగా చేసుకుని ఫిలిం కొనసాగుతుంది. కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఒపి, ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను, నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, యాదగిరి, జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, కొట్టె శ్రీలత, లగిశెట్టి ప్రభాకర్, పోషమ్మ, కోట బిక్షపతి, ఎల్లస్వామి తదితరులు నటించారు. త్వరలోనే పార్ట్ 2 కూడా విడుదల చేస్తామని, ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేస్తున్న ఈ షాట్ ఫిలిం అందరు వీక్షించాలని, లైక్, కామెంట్, షేర్ చేయాలని సబ్స్క్రయిబ్ చేసుకోవడం మరచిపోవద్దని కార్యనిర్వాహకులు జి. కృష్ణ కోరారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణం మరియు అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు చేపట్టాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజామంటలు) :** ఇల్లందకుంట మండలంలో గల టేకుర్తి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు తాము గత 11 ఏళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్నామని తమకు ఇప్పటివరకు బదిలీలు గాని ప్రమోషన్లు గాని ఇవ్వలేదని వారు వాపోయారు బదిలీలతోపాటు 010 ద్వారా వేతనాలు చెల్లించడం ప్రమోషన్లు ఇవ్వడం కారుణ్య నియామకాలు చేపట్టడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అన్వర్ పాషా కే రవి తిరుపతిరెడ్డి సూర్య భగవాన్ భాగ్యలక్ష్మి సంధ్యారాణి తిరుపతి భవాని అజీమ్ అమీన్ శంషాద్దీన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు జాతీయ జెండా అందజేసిన అసిస్టెంట్ సూపరైండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ కిరణ్ రెడ్డి



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ కల్చరల్ అండ్ టూరిజం శాఖ ఆదేశం మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు జాతీయ జెండా అందజేసిన జగిత్యాల అసిస్టెంట్ సూపరైండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ కిరణ్ రెడ్డి మరియు పోస్టు ఆఫీసు అధికారులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క భారతీయుడు వారి ఇంటి పై జాతీయ జెండా ఎగుర వేసి, దేశ ఐక్యతను, దేశ భక్తి నీ చాటాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల పోస్ట్ మాస్టర్ హనుమాండ్లు, పోస్ట్ మెన్ సిలివేరి రమేష్, మెయిల్ ఓవర్సీస్ గోపి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించిన విశ్వబ్రాహ్మణులు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో విశ్వబ్రాహ్మణల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలను పండుగగా భావించి బుధవారం నిర్వహించారు. పాడిపంట చల్లగా ఉండాలని మొక్కులు సమర్పించుకున్నారు.డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు బ్రహ్మచారి, రవీందర్ చారి, శంకరయ్య,సతీష్, చీర్లవంచ అనిల్, కందుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చేవరకు వెన్నంటే ఉంటా

### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్



**జగిత్యాల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు పొందే వరకు వారి వెన్నంటే ఉంటానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం గత 12 రోజులుగా నిరవదిక నిరసన దీక్ష చేపట్టిన జర్నలిస్టులు బుధవారం దీక్షా స్థలంలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసనను తెలిపారు. దీక్షకు విచ్చేసి సంఘీభావం తెలిపిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.... తాను రాజకీయల్లోకి వచ్చిన నాటి నుండి ఇళ్ల స్థలాల కోసం జగిత్యాల జర్నలిస్టుల డిమాండ్ వినిపిస్తుందన్నారు. జర్నలిస్టులు కొత్తగా అడిగింది ఎం లేదని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు హామీ ఇచ్చిందన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ నెరవేరకుండా కొంతమంది నాయకులు అడ్డుపడుతున్నారని తెలిసిందని ఈ పద్ధతి మానుకోవాలని హితవు పలికారు. జర్నలిస్టుల న్యాయమైన కోరిక తీరేవరకు తాను వెన్నంటే ఉంటానన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని, తాను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేయడమే కాకుండా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ద్వారా కూడా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇచ్చే రాయితీ రైల్వే పాసులను పునరుద్ధరించాలని ఎంపీ కి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కృష్ణ హరి, బీజేపీ సీనియర్ నాయకులు చిలుకమర్రి మదన్ మోహన్, దశరథ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..



**కోరుట్ల ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు 5,36,400 ఐదు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రజలు అనుకోకుండా ప్రమాదాలకు గురి అయిన సందర్భంలో ఆర్థికంగా లేని వ్యక్తులను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఉందని, దానిని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీడీ కార్మికులు, ప్రతిరోజు పని చేసుకునే కూలీలు ఉన్నారని వారికి అందుబాటులో ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.




**ఇటీవలే జనగామ అర్బన్ సిఐ గా బదిలీపై వచ్చిన దామోదర్ రెడ్డి కి సాధారంగా స్వాగతం పలికిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేముల మల్లేష్,డిసిసి కార్యదర్శి ఈదులకంటి వెంకట్ రెడ్డి,మాజి సర్పంచ్,మాజి ఎంపీటీసీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్.**



**ఢిల్లీ నుండి వీరుడిలా విజయాన్ని మోసుకొొచ్చిన ఎస్సీ వర్గీకరణ విజయ సారధి, మహాజన నేత మందకృష్ణ మాదిగ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ.**

## బీజేవైఎం జనగామ ఆధ్వర్యంలో సామూహిక జనగణమన గీతాలాపన

**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** బీజేవైఎం ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూపార్క్ వద్ద బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులు, యువతీ యువకులతో సామూహిక జనగణమన గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలకు భారతజాతి మొత్తం సిద్ధమైనదని ఈ వేడుకలను ప్రతి భారత పౌరుడు ఉత్సహంగా జరుపుకోవాలని, పల్లె నుండి పట్నం వరకు సంబురాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. భరతమాత బానిస సంకెళ్ల తెంచడానికి నేతాజీ-షాహిద్ భగత్ సింగ్ - చంద్రశేఖర్ ఆజాద్ వంటి విరయోధులు ఉరి కొయ్యలను ముద్దాడారాని అన్నారు. త్యాగాలను నిరంతరం తల్చుకోవడం వారిని స్మరించుకొవడం బాధ్యతని అన్నారు, ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవం రోజు తమ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరావేసి సెల్ఫీలు తీసుకొని సామజిక మధ్యమాల్లో పంచుకువాలని జాతి కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులను పుష్పాంజలి ఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్ర గుప్తా, ఉడుగుల రమేష్, పవన్ శర్మ పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**జనగామ ఆగస్ట్ 14 (ప్రజామంటలు) :** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తైనట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 77 వసంతాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆగస్టు 15 జరగనున్న కార్యక్రమం వివరాలిలా ఉన్నాయి. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8:30 గంటలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారు.అనంతరం ధర్మకంచ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కు ముఖ్య అతిథిగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విచ్చేసి ఉదయం 9:30 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. 9:35 నుంచి 9:40లోపు పోలీస్ శాఖ వారిచే అతిథి గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం 9:40 నుంచి 9:50 లోపు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ కార్యక్రమం 9:50 నుంచి పది గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్య అతిథి ప్రసంగపాఠం చదివి వినిపిస్తారు. 10 గంటల నుంచి 10:50 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో దేశభక్తిని స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ. 10:50 నుంచి 11:20 వరకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేయడం జరుగుతుంది. తదనంతరం 11:20 నుంచి 11:30 వరకు ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ల సందర్శన ఉంటుంది.

## విద్యారంగ సమస్యలకు 5,000 కోట్ల కేటాయించాం



**హైదరాబాద్, (ప్రజా మంటలు) :** రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రతి జిల్లా కలెక్టరు, శాసనసభ్యులు, విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు పొన్నం ప్రభాకర్. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశు భ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించామని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోంది, త్వరలోనే విద్యార్థులకు శు భవార్త చెప్తామన్నారు పొన్నం ప్రభాకర్.విద్యారంగ సమస్యలకు 5,000 కోట్ల రూపాయలు కేటాయించామని, అసౌకర్యాలతో ఉన్న అన్ని విద్యాసంస్థలకు స్థలాల కేటాయింపు జరిపి పక్క భవనల నిర్మాణం చేపడతామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. అంతేకాకుండా.. హుస్నాబాద్ నియోజకవర్గంలో 42 రైతు వేదికల ద్వారా యువ రైతులకు విజ్ఞప్తి చేస్తున్నన్నారు. యువరైతులకు వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం తరపున అవసరమైన రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని, హుస్నాబాద్ లో యువరైతులకు వ్యవసాయ ఆధారిత పథకాలకు అవసరమైన రుణాలు ఇప్పించేందుకు నేను, యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్.

## జిల్లా కలెక్టర్ లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్



- ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను నిత్యం పరిశీలించాలి,
- స్వచ్ఛదనం.. పచ్చదనం నిరంతర ప్రక్రియ

**జగిత్యాల్, ఆగస్టు 14(ప్రజా మంటలు ) :** ప్రజారోగ్యంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం.. పచ్చదనం తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం మాట్లాడారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ మలేరియా, చికెన్ గునియా, టైఫాయిడ్ నిర్ధారణకు వైద్య ఆసుపత్రిలో రక్త పరీక్షలు ఎక్కువ సంఖ్యలో చేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఎవరికైతే దవాఖాన సేవలు అవసరమవుతాయో వారికే అందించాలని పేర్కొన్నారు.

రోగులు అందరూ హాస్పిటల్లో ఉండాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారుహాఈ విషయంలో ప్రైవేట్ ఆస్పత్రులపై నిఘా ఉంచాలని అవసరమైన కేసులను మాత్రమే అడ్మిట్ అయ్యేలా చూడాలని, అనవసరంగా రక్తం ఎక్కించడం ఇతర మెడిసిన్లు ఇవ్వకుండా చూడాలని ఆదేశించారు.

డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను పరిశీలించాలని నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారింట్లో అందరికీ రక్తం పరీక్షలు చేయించి అవసరమైన వైద్యం అందించాలని ఆదేశించారు.

గురుకుల విద్యాలయాలు హాస్టల్స్ ను జిల్లా అధికారులు సందర్శించాలని అక్కడ దోమల నియంత్రణకు ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించాలని పిల్లలు ప్రతిరోజు టిఫిన్, భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలని, నిల్వ ఉన్న ఆహారం తీసుకోవద్దని వారికి వివరించాలని ఆదేశించారు.

ప్రతి శుక్రవారం డ్రైడేగా,హాలాగే ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమాలను కొనసాగించాలని ఆదేశించారు. ఇటీవల కార్యక్రమం విజయవంతం కృషిచేసిన అధికారుల అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం రానున్న నెలల్లో నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు.

వన మహోత్సవంలో భాగంగా ఆయా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మొక్కలకు జియో ట్యాగింగ్ చేసి సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు పరిశు భ్రత చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ దవఖానల్లో రోగులకు సంఖ్య కనుగుణంగా బెడ్ల సంఖ్య పెంచాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లోహాకలెక్టర్ సత్య ప్రసాద్ లోకల్ బాడీ కలెక్టర్ బిసి వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేరు అధికారులు మరియు డీఎంహెచ్ఓ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కు గురైన 2 సంవత్సరాల బాలుడి కేసును 16 గంటల్లో ఛేదించిన జిల్లా పోలీసులు కిడ్నాపర్ అరెస్ట్

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల ఆగస్టు 14 (ప్రజా మంటలు) :** మంగళ వారం సాయంత్రం మెట్ పల్లి పట్టణం లో ని దుబ్బావాడ లో సాయంత్రం 6:30 గంటల కు 2 సంవత్సారాల వయస్సు గల అబ్బాయి, తన అక్క వయస్సు:7 సం,, తో పాటు ఉండగా పల్సర్ బైక్ పై ఒక గుర్తు తెలియని వ్యక్తి, మొఖానికి మస్కు ధరించి వచ్చి బాలుడి అక్కకు రూ.20 ఇచ్చి ఎదైన కొనుక్కొని తినుమని పంపి, అట్టి బాలుడిని బైక్ పై ఎక్కించికొని అక్కడి నుంచి పారిపోగా, అట్టి బాలుని అక్క తన తమ్ముని వద్దకు రాగ తన తమ్ముడుని బైక్ పై ఎక్కించుకొని పారిపోవడం చూసి వెంటనే తన తల్లిదండ్రుల వద్దకు వచ్చి జరిగిన విషయం చెప్పడం జరిగింది. డయల్-100 ద్వార అట్టి బాలుని తల్లిదండ్రులు మేట్ పల్లి పొలిస్ స్టేషన్ కు సమచారం ఇచ్చి, సంఘటన గురించి పిర్యధు చేయగా, పొలిస్ వారు కేసు నమోదు చేయటం జరిగింది.

వెంటనే జిల్లా ఎస్పి అశొక్ కుమర్ ఆదేశాల మేరకు మేట్ పల్లి డి ఎస్ పి అయిన ఉమ మహేశ్వర్ పర్యవేక్షణ లో మెట్పల్లి సి ఐ నిరంజన్ రెడ్డి, కొరుట్ల సీఐ బి.సురెష్ మరియు సి సి ఎస్ సీఐ లక్ష్మి నారయణ, మెట్పల్లి ఇబ్రహింపట్నం, మల్లపూర్ లకు చెందిన చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు ఎస్ ఐ లు మరియు స్పెషల్ పార్టి సిబ్బంది లను 6 బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ అయిన బాలుడిని గురించి మరియు నిందితుని గురించి గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం మధ్యహ్నం 2 గంటల సమయం లో వెంకట్రావు పెట్ శివారు లో ఒక వ్యక్తి బైక్ పై బాలున్ని తీసుకవెల్లుతుండగా, పొలిస్ వారు అతనిని పట్టుకొని బాలుడిని సురక్షితంగా తీసుకొనిరావడం జరిగింది.

**16 గంటలలో కిడ్నప్ కేసును ఛేదించిన పొలిస్ సిబ్బందిని జిల్లా ఎస్పి అశోక్ కుమర్ అభినందించారు.**

ఇట్టి సమావేశం లో మేట్పల్లి డి ఎస్ పి అయిన ఉమ మహేశ్వర్, మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, కొరుట్ల సీఐ బి.సురెష్ మరియు సి సి ఎస్ సిఐ లక్ష్మి నారయణ, మెట్పల్లి ఇబ్రహింపట్నం, మల్లపూర్ లకు చెందిన చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు ఎస్ ఐలు మరియు స్పెషల్ పార్టి సిబ్బంది పాల్గొన్నారు.



## రేకొండలో ఉచిత మెగా వైద్య శిబిరం

### 327 మందికి ఉచిత వైద్య పరీక్షలు

**చిగురుమామిడి ఆగస్త్ 14 (ప్రజామంటలు) :** ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్, సుసన్న ఫౌండేషన్ మరియు శ్రీనివాస విజన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సామాజిక వేత్త తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జన్నాపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై సందర్శించి వైద్య పరీక్షలు చేసుకొని వైద్య బృందాన్ని అభినందించారు. శిబిరంలో 327 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఎక్స్-రే, ఇసిజి, కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేశామని చెప్పారు. ఈ మెడికల్ క్యాంపులో ఎక్సరే, ఈసీజీ, దంత పరీక్షలు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో క్యాంపు కోఆర్డినేటర్ జయరాజు మరియు తోటపల్లి ఎలీషా కార్యదర్శి అజయ్ కుమార్,తాజా మాజీ సర్పంచ్ పిట్టల రజిత-శ్రీనివాస్ , ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి, డాక్టర్స్: వాణి , భారత్, అజయ్, మనోజ్ఞ, సంపత్ మరియు సౌజన్య, ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ కుసుమ ఫార్మసీ,స్వామి, సమూయేలు, నరసింహ, సన బేగం, రవి, సుబ్రహ్మణ్యం, చెంచాల రవి, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com